# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి : సంపుటి : 01, సంచిక : 158, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 14 - ఆగష్టు - 2024


## హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సుప్రీం కోర్టులో పిటిషన్..!



2

- పిటిషన్ దరఖాస్తులను నమోదు చేయమని రిజిస్ట్రీని ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరారు
- పెట్టుబడిదారుల నష్టంపై కేంద్ర ప్రభుత్వం సెబీ వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని తివారీ

## గ్రీన్ ఎనర్జీ కోసం పన్ను రాబడి ముఖ్యం



2

ఢిల్లీ : దేశంలో పునరుత్పాదక శక్తి పెంపుదలపై దృష్టి సారించిన నేపథ్యంలో గ్రీన్ పవర్ కోసం వివిధ ఆవిష్కరణలకు సంబంధించి గ్లోబల్ ఫండ్స్ అందుబాటులో లేనప్పుడు పన్ను రాబడి ద్వారా వచ్చే నిధులు ఈ రంగానికి ఉపయోగపడుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగస్టు 13 న చెప్పారు. భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్

## 2036 నాటికి 152 కోట్లు దాటనున్న జనాభా-పెరగనున్న మహిళలు

- 2036 నాటికి స్వల్పంగా పెరిగి 48.8 శాతానికి చేరనున్నట్లు తెలిపింది
- జననాల వృద్ధి తగ్గడమే ఇందుకు కారణం
- ప్రపంచ జనాభాలో అగ్రస్థానంలో ఉన్న భారత్ మరిన్ని రికార్డులు బద్దలు కొట్టే దిశగా
- జనాభాను పెంచుకోబోతందన్న అంశంపై కేంద్రం తాజా అంచనాలు

ఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచ జనాభాలో అగ్రస్థానంలో ఉన్న భారత్ మరిన్ని రికార్డులు



2

## కాకినాడ పోర్టు ఏ ఒక్క కుటుంబానిదీ కాదు



2

కాకినాడ యాంకరేజి పోర్టు వద్ద చెక్ పోస్టును తనిఖీ చేసిన నాదెండ్ల

రేషన్ మాఫియా అక్రమాలపై సీఎంతో చర్చిస్తామని వెల్లడి

సీఐడీతో గానీ, ఇతర సంస్థలతో గానీ విచారణ జరిపిస్తామని స్పష్టీకరణ

అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న బియ్యం రవాణా మిగతా..2లో

# కేసీఆర్ కు బిగ్ షాక్ ప్లాన్ చేసిన రేవంత్ రెడ్డి!!



- బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, నేతలు రోజుకు ఒక అంశం పైన రేవంత్ సర్కార్ ను టార్గెట్
- రైతులకు రుణమాఫీ చేసిన తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన కాస్త సానుకూలత వచ్చింది
- కేటీఆర్, హరీష్ రావు చేసే వ్యాఖ్యలను తిప్పి కొట్టడంలో రేవంత్ క్యాబినెట్ మంత్రులు ఫెయిల్
- కేసీఆర్ కు చెక్ పెట్టే బిగ్ ప్లాన్ లో రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం

2లో

హైదరాబాద్ :తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని టార్గెట్ చేస్తూ ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, మిగతా..2లో

## రూ.5 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం



2లో

- ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది
- గురుకులంలో చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించారు
- పెద్దాపూర్ గురుకులంలో మిగిలిపోయిన పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ

హైదరాబాద్ : జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సందర్శించారు. మిగతా..2లో

## వైద్యురాలిపై హత్యాచారం కేసు సీబీఐకి అప్పగింత...




2

ఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా లేడీ డాకర్ట్ రేప్ అండ్ మర్డర్ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ కోల్‌కతా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది. ఈ కేసు విచారణకు ఆదివారం వరకు కోల్‌కతా పోలీసులకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ డెడ్‌లైన్ విధించారు. అయితే దీదీ డెడ్‌లైన్ కంటే ముందే హైకోర్టు కేసు విచారణను సీబీఐకి అప్పగించింది. కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ ఆస్పత్రి ప్రిన్సిపల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను వేరే మెడికల్ కాలేజ్ బదిలీ మీద పంపడం కాదు.. సెలవులపై వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. జూనియర్ డాక్టర్ హత్యను ఆస్పత్రి అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. అతి దారుణంగా మిగతా..2లో

## చంద్రబాబు సంచలన నిర్ణయం.. విశాఖ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కూటమి దూరం



- గెలవడం కష్టం కాకున్నా హుందా రాజకీయాల కోసమే నిర్ణయమన్న చంద్రబాబు
- అధినేత నిర్ణయంపై పార్టీ నేతల హర్షం
- నేటితో ముగియనున్న ఉప ఎన్నిక నామినేషన్ల గడువు

# ఏపీలో చర్చ మొదలైంది

2లో

- కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో మోసమే కనిపిస్తోందని వైఎస్ జగన్
- జన్మభూమి కమిటీలు చుట్టూ, తెలుగుదేశం నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చింది
- ఇంగ్లిషు మీడియం చదువులు అటకెక్కే పరిస్థితి నెలకొంది
- మాట తప్పకుండా మేనిఫెస్టోనే అమలు చేశామని పేర్కొన్నారు



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగు దేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు సంధించారు.

## ఏపీలో మహిళలకు మరో పథకాన్ని ప్రారంభిస్తున్న చంద్రబాబు

నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత

సంక్షేమ పథకాలను కొనసాగించక తప్పని పరిస్థితి నెలకొంది

ఎన్డీయే కూటమి ప్రభుత్వం తాజాగా మహిళలకు మరో పథకాన్ని తీసుకొచ్చింది

ఏపీలోని అన్ని ఆసుపత్రుల పనితీరు దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా ముందుండాలి



వివరాలు 2లో..

అమరావతి : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ప ˇయనింపచేయాలని, సంపదను సృష్టించాలంటూ తరుచుగా చెప్పే ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత

# వరల్డ్ క్లాస్ నగరంగా అమరావతి.. చంద్రబాబు దూకుడు!!



నలుగురు సభ్యులతో కూడిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్ తో కలిసి వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ

2లో

- అమరావతిని ప్రపంచం గుర్తించే లెవల్ లో తీర్చి దిద్ది ఏపీకి పెట్టుబడులు
- తాజాగా సీఎం నారా చంద్రబాబు నాయుడుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ
- అమరావతిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న భవనాలను వారు పరిశీలించారు
- ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం అమరావతికి అండగా ఉండేందుకు సానుకూలంగా ఉంది

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజధాని అమరావతి విషయంలో సీఎం చంద్రబాబు చాలా సీరియస్ గా ఫోకస్ చేస్తున్న విషయం తెలిసిందే. రాజధాని అమరావతిని ప్రపంచం గుర్తించే మిగతా..2లో

## భరతనాట్య ప్రదర్శనతో రికార్డులకెక్కిన చైనా బాలిక



2

## కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి మేల్కొన్నందుకు సంతోషం: కేటీఆర్



2

## హిండెన్‌బర్గ్ ఆరోపణలపై
# సుప్రీం కోర్టులో పిటిషన్..!

ఢిల్లీ: హిండెన్‌బర్గ్ ఆరోణలపై తాజాగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు అయింది. పిటిషన్‌ను నమోదు చేయడానికి సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ నిరాకరించినట్లు పిటిషనర్ ఫిర్యాదు చేశారు. పిటిషన్ దరఖాస్తులను నమోదు చేయమని రిజిస్ట్రీని ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరారు. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలకు వ్యతిరేకంగా %ఖా% షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన మోసం ఆరోపణలను పరిష్కరించడానికి తీసుకున్న చర్యపై సెబీ నుంచి స్టేటస్ రిపోర్ట్ కోరిన దరఖాస్తును జాబితా చేయడానికి కోర్టు రిజిస్ట్రీ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు ఓ లాయర్. న్యాయవాది విశాల్ తివారీ దాఖలు చేసిన అప్పీల్‌లో జనవరి 3న నాటి ఆదేశాలలో సుప్రీం కోర్టు తన విచారణను పూర్తి చేయడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి మూడు నెలల గడువు ఇచ్చింది. ఆ క్రమంలో అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ చేసిన స్టాక్ మానిప్యులేషన్ ఆరోపణలపై జోక్యం చేసుకోవడానికి లేదా తదుపరి చర్యలకు ఆదేశించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వివాదంపై వార్తాపత్రికల నివేదికల ద్వారా వెళ్లలేమని లేదా నిపుణుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. అయితే ఈ విషయంలో ఏదైనా తదుపరి చర్య అవసరమా లేదా అని సెబీకే వదిలి వేసింది. ఈ విచారణను ఈ కాలక్రమంలో "ప్రాధాన్యంగా" పూర్తి చేయాలని కోర్టు ఆదేశించాలని తివారీ కోరారు. జూన్ 3న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారంలో సెబీ దర్యాప్తు ని వేదికను సమర్పించింది. భారతీయ సెక్యూరిటీల మార్కెట్ పటిష్టతను మెరుగుపరిచేందుకు కోర్టు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకున్నారా లేదా అనే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో పాటు సెబీ కూడా స్టేటస్ రిపోర్టును సమర్పించింది. లోక్‌సభ 2024 ఫలితాల తర్వాత షేర్ మార్కెట్ పతనం, పెట్టు బడిదారుల నష్టంపై కేంద్ర ప్రభుత్వం సెబీ వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని తివారీ కోరారు. అయితే, ఆగస్ట్ 5న, కోర్ట్ రిజిస్ట్రార్ దరఖాస్తును "పూర్తిగాజిస్ట్రార్ దరఖాస్తు తప్పుగా భావించారు" అని ఎటువంటి సహేతుకమైన కారణాన్ని వెల్లడించలేదని పేర్కొంటూ సుప్రీం కోర్టుకు వెళ్లారు. తివారీ వైఖరికి విరుద్ధంగా సెబీ దర్యా ప్తునకు కోర్టు ఎలాంటి గడువు విధిం చలేదని రిజిస్ట్రార్ వాదించారు. అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా 2023 హిండెన్‌బర్గ్ నివేదిక ప్రచురించిన తర్వాత నష్టాలను చవిచూసిన ప్రజలకు, పెటుబడిదారులకు సెబీ దర్యాప్తు ముగింపులు ఏమిటో తెలుసుకోవడం చాలా ముఖ్యం అని తివారీ పేర్కొన్నారు.

## గ్రీన్ ఎనర్జీ కోసం పన్ను రాబడి ముఖ్యం

మొదటి పేజి తరువాయి

గ్రీన్ పవర్ కోసం వివిధ ఆవిష్కరణలకు సంబంధించి గ్లోబల్ ఫండ్స్ అందుబాటులో లేనప్పుడు పన్ను రాబడి ద్వారా వచ్చే నిధులు ఈ రంగానికి ఉపయోగపడుతాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగస్టు 13 న చెప్పారు. భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో మాట్లాడిన ఆమె, పన్నులను సున్నాకు తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను, కానీ దేశం ముందున్న సవాళ్ల కారణంగా భారతదేశ పన్నులను శూన్యంగా చేయలేమని ఆమె అన్నారు. భారత్ స్వంత నిధులతో శిలాజ ఇంధనం నుండి పునరుత్పాదక శక్తికి మారడానికి ముందుకు సాగుతుంది. ఈ దిశగానే భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికోసం ప్రపంచ నిధులకు వేచి ఉండలేము. పునరుత్పాదక శక్తి పరివర్తన స్థిరంగా ఉండాలంటే, వినూత్న పరిష్కారాలు అవసరం. పన్నుల ద్వారా వచ్చే డబ్బును పరిశోధనలకు నిధులు సమకూర్చేందుకు చాలా ముఖ్యం అని నిర్మలా చెప్పారు. గ్రీన్ ఎనర్జీ కోసం ఇంధన నిల్వలో అగ్రగామిగా ఉండాలి. సౌరశక్తిని నిల్వ చేసుకునే సామర్థ్యం మనకు లేదు. దీనిని నిల్వ చేయడానికి బ్యాటరీ సామర్థ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది, బ్యాటరీ నిల్వలో భారతదేశం ముందంజలో నిలిచే వరకు, దేశం బొగ్గు, ముడి చమురు వంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడుతూ, 2024 మార్చిలో, ఎఐ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ కేటాయింపులను కేబినెట్ ఆమోదించిందని చెప్పారు. అంతేకాకుండా, సెమీకండక్టర్ చిప్‌ల అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ కోసం భారతదేశం మూడు యూనిట్లను ఏర్పాటు చేసినట్లు సీతారామన్ తెలిపారు.

## 2036 నాటికి 152 కోట్లు దాటనున్న జనాభా-పెరగనున్న మహిళలు

మొదటి పేజి తరువాయి

భారత్ మరిన్ని రికార్డులు బద్దలు కొట్టే దిశగా సాగుతోంది. ఇప్పటికే 144 కోట్ల జనాభాతో టాప్ లో ఉన్న భారత్.. వచ్చే పుష్కర కాలంలో ఏ మేరకు జనాభాను పెంచుకోబోతందన్న అంశంపై కేంద్రం తాజా అంచనాలు విడుదల చేసింది. దీని ప్రకారం భారత్ 2036 నాటికి 152 కోట్ల జనాభాను దాటేస్తుందని అంచనా వేసింది. అలాగే మహిళల వృద్ధి రేటు కూడా పెరకబోతోందని తెలిపింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ వివరాలు వెల్లడించింది. కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ దేశంలో జనాభా పెరుగుదలపై తాజా అంచనాలు వెల్లడించింది. ఇందులో 2036 నాటికి 152.2 కోట్లకు దేశ జనాభా చేరబోతోంది. అలాగే మహిళా జనాభా స్వల్పంగా పెరగనుంది. 2011లో మహిళా జనాభా దేశం మొత్తం జనాభాలో 48.5 శాతం ఉండగా.. అది 2036 నాటికి స్వల్పంగా పెరిగి 48.8 శాతానికి చేరనున్నట్లు తెలిపింది. అంటే ఓవరాల్ గా చూస్తే వచ్చే 12 ఏళ్లలో మహిళా జనాభా కేవలం 0.3 శాతమే పెరగనుంది. 2023లో మహిళలు మరియు పురుషులు పేరుతో వెలువరించిన ఈ నివేదికలో వచ్చే 12 ఏళ్లలో 15 ఏళ్ల లోపు జనాభా కూడా తగ్గనున్నట్లు తెలిసింది. జననాల వృద్ధి తగ్గడమే ఇందుకు కారణం. అలాగే 60 ఏళ్లకు పైగా వ్యక్తుల జనాభా పెరగనున్నట్లు తేలింది. 2036 నాటికి భారత్ లో మహిళా జనాభా పెరుగుదల వల్ల ప్రస్తుతం ఉన్న స్త్రీపురుషుల నిష్పత్తి 943 నుంచి 952కు చేరబోతోందని ఈ రిపోర్టు తెలిపింది. దీంతో స్త్రీ పురుషుల సమానత్వం దిశగా మరో అడుగు పడుతుందని అంచనా వేశారు.తద్వారా దేశంలో స్త్రీపురుష సమానత్వం కోసం ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు కొంతమేర ఫలితం ఇచ్చినట్లే భావిస్తున్నారు.

## భరతనాట్య ప్రదర్శనతో రికార్డులకెక్కిన చైనా బాలిక

ఢిల్లీ: పొరుగు దేశం చైనాలో మన సంప్రదాయ నృత్యానికి ఆదరణ పెరుగుతోంది. భరత నాట్యం నేర్చుకోవడానికి చైనా చిన్నారులు క్యూ కడుతున్నారు. తాజాగా బీజింగ్ లో చైనా బాలిక లియ్ ముజి (13) అరంగేట్రం ప్రదర్శన చేసింది. చైనాలో చైనా టీచర్ దగ్గర భరత నాట్యం నేర్చుకుని సోలోగా అరంగేట్రం చేసిన తొలి బాలికగా ముజి రికార్డు సృష్టించింది. చైనాలో భారత రాయబారి ప్రదీప్ రావత్ అర్ధాంగి శ్రుతి రావత్ చీఫ్ గెస్ట్ గా హాజరై బాలికను అభినందించారు. ఈ నెలాఖరులో ముజి చెన్నైలోనూ నాట్య ప్రదర్శన చేయనుందని బాలిక గురువు జిన్ షాన్ షాన్ చెప్పారు. గత పదేళ్లుగా ముజికి నాట్యం నేర్పిస్తున్నట్లు వివరించారు. భరత నాట్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు తొలిసారిగా గురువు, ఇతరుల ముందు ప్రదర్శన చేయడాన్ని అరంగేట్రంగా వ్యవహరిస్తారు. అరంగేట్రం పూర్తిచేసిన విద్యార్థి సొంతంగా ప్రదర్శనలు ఇవ్వడానికి, ఇతరులకు నాట్యం నేర్పడానికి గురువు అనుమతి లభిస్తుంది. లియ్ ముజి గురువు జిన్ షాన్ షాన్ భరత నాట్యంపై మక్కువతో చెన్నైకి వచ్చి నాట్యం నేర్చుకున్నారు. ఆపై 1999లో ఢిల్లీలో అరంగేట్రం చేశారు. ఆ తర్వాత చైనాకు వెళ్లి డ్యాన్స్ స్కూలు ఏర్పాటు చేసి చైనా చిన్నారులకు నాట్యం నేర్పిస్తున్నారు.

## వైద్యురాలిపై హత్యాచారం కేసు సీబీఐకి అప్పగింత...

మొదటి పేజి తరువాయి

కేసు విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది. ఈ కేసు విచారణకు ఆదివారం వరకు కోల్‌కతా పోలీసులకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ డెడ్‌లైన్ విధించారు. అయితే దీదీ డెడ్‌లైన్ కంటే ముందే హైకోర్టు కేసు విచారణను సీబీఐకి అప్పగించింది. కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ ఆస్పత్రి ప్రిన్సిపల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను వేరే మెడికల్ కాలేజ్ బదిలీ మీద పంపడం కాదు.. సెలవులపై వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. జూనియర్ డాక్టర్ హత్యను ఆస్పత్రి అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. అతి దారుణంగా అత్యాచారం చేసి చంపేస్తే .. ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు తొలుత కుటుంబసభ్యులకు ఫోన్ వచ్చినట్టు తెలుస్తోంది. ఘటన జరిగిన ఉదయం నుంచి ఏం జరిగిందనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు సమర్పించింది. ఈ క్రమంలో ధర్మాసనం ఈ కేసును సీబీఐకి అప్పగించింది. ప్రధాన న్యాయమూర్తి టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్.. వైద్యురాలిపై అత్యాచారం, హత్య గురించి ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశ్నించింది. ఎక్కువ సమయం వృథా చేస్తే, ఎక్కువ ఆధారాలు మాయమవుతాయని.. ఈ కేసులో అన్ని పత్రాలను సీబీఐకి అందజేయాలని ఆదేశించింది. సీబీఐ వెంటనే ఈ దర్యాప్తును ప్రారంభిస్తుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు విచారణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ కేసు పత్రాలను ఇంటిలిజెన్స్ అధికారులు స్వయంగా సేకరించనున్నారు. నిందితుడు సంజయ్‌రాయ్ కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌ను అతి కిరాతకంగా రేప్ చేసి చంపేశాడు. హాస్పిటల్ సెమినార్ హాల్లో చదువుకుంటున్న లేడీ డాక్టర్‌ను పాశవికంగా అత్యాచారం చేసి అనంతరం దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనపై డాక్టర్లు దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. ఎమర్జెన్సీ విధులను కూడా బహిష్కరించారు. ఢిల్లీ ఎయిమ్స్ , లక్నోలో వైద్యులు ఆందోళనలను మరింత తీవ్రతరం చేశారు. ..నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపారు.

# వరల్డ్ క్లాస్ నగరంగా అమరావతి.. చంద్రబాబు దూకుడు!!

మొదటి పేజి తరువాయి

రాజధాని అమరావతిని ప్రపంచం గుర్తించే లెవల్ లో తీర్చి దిద్ది ఏపీకి పెట్టుబడులను ఆకర్షించాలనే ప్లాన్ లో ఉన్నారు సీఎం చంద్రబాబు, ఈ క్రమంలో రాజధాని అమరావతి నిర్మాణానికి శరవేగంగా అడుగులు వేస్తున్నారు.

చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల భేటీ

ఈ క్రమంలో తాజాగా సీఎం నారా చంద్రబాబు నాయుడుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ అయ్యారు. నలుగురు సభ్యులతో కూడిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్ తో కలిసి వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు.

వరల్డ్ బ్యాంక్ ప్రతినిధుల మూడు రోజుల పర్యటన

ఈ బృందంలో వరల్డ్ బ్యాంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సీనియర్ స్పెషలిస్ట్ రఘు కేశవన్, లీడ్ ట్రాన్స్పోర్ట్ స్పెషలిస్ట్ గెరాల్డ్ పాల్ అలీవియర్,సీనియర్ అర్బన్ స్పెషలిస్ట్ కింగ్ యున్ షెన్, సౌత్



ఏషియా అర్బన్ ప్రాక్టీస్ మేనేజర్ అబేదాలిరజాక్ ఎఫ్.ఖలీల్ ఉన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం విజయవాడకు వచ్చిన ప్రపంచ బ్యాంక్ బృందం మధ్యాహ్నం వరకూ విజయవాడ సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు.

రాజధాని అమరావతిలో పర్యటించిన వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు

సీఆర్డీయే గురించి అమరావతి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందానికి వివరించారు. శనివారం మధ్యాహ్నం అమరావతిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న భవనాలను వారు పరిశీలించారు. రెండో రోజు ఆదివారం రాజధానిలోని రోడ్లను, కొండవీటి వాగు ఎత్తిపోతల పంప్ హౌస్ పనులను పరిశీలించడం తో పాటు విట్, ఎస్ఆర్ఎం, ఎయిమ్స్ లను పరిశీలించారు.

ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి నిర్మాణ వివరాలు చెప్పిన చంద్రబాబు

సోమవారం సెక్రటేరియట్ లో సీఎం చంద్రబాబుతో వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణంలో ఎలా ముందుకెళ్తుందనే దానిపై వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులకు సీఎం వివరించారు. ప్రపంచంలోని ఉత్తమ ప్రమాణాలు, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని అమరావతి నిర్మాణం చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు వారికి వివరించారు.

**అమరావతికి అండగా ప్రపంచ బ్యాంకు**

చంద్రబాబు తో మాట్లాడిన అనంతరం ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం అమరావతికి అండగా ఉండేందుకు సానుకూలంగా ఉందని సీఆర్డీయే అధికారులు చెప్పారు. మరోమారు ప్రపంచ బ్యాంకు ఉన్నతాధికారుల బృందం మళ్ళీ మన రాష్ట్రానికి వస్తుందని, ఆ తర్వాతే రాబోయే రుణంపై స్పష్టత వస్తుందని అన్నారు.

# కేసీఆర్ కు బిగ్ షాక్ ప్లాన్ చేసిన రేవంత్ రెడ్డి!!

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, నేతలు రోజుకు ఒక అంశం పైన రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేసిన తర్వాత ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన కాస్త సానుకూలత వచ్చింది.

రేవంత్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్న కేటీఆర్, హరీష్ రావులు

ఇక ఆ తర్వాత వరుసగా రేవంత్ రెడ్డి బృందం పెట్టుబడుల కోసం విదేశాలలో పర్యటించడం కూడా ఓ రకంగా తెలంగాణ రాష్ట్రానికి సానుకూల అంశమే. అయితే వీటి పైన ప్రజల ఫోకస్ పడకుండా రేవంత్ సర్కార్ ను తమదైన శైలిలో టార్గెట్ చేస్తున్నారు కేటీఆర్, హరీష్ రావులు. కేటీఆర్, హరీష్ రావు చేసే వ్యాఖ్యలను తిప్పి కొట్టడంలో రేవంత్ క్యాబినెట్ మంత్రులు ఫెయిల్ అవుతున్నారు.

బీఆర్ఎస్ కు చెక్ పెట్టేలా ప్లాన్ చేసిన రేవంత్

ఇక ఈ క్రమంలోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ దూకుడుకు చెక్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా దానికోసం ఒక ప్లాన్ కూడా రెడీ చేసినట్టుగా సమాచారం. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు తిరిగి వచ్చిన వెంటనే మరొకమారు కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని, ఈ చేరికలతో బిఆర్ఎస్ నేతలకు షాక్ ఇవ్వాలని రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

కాంగ్రెస్ లో చేరనున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

ఇప్పటికే కాంగ్రెస్ కు దగ్గరగా ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంతనాలు జరుపుతున్నారని, రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ లో అడుగు పెట్టగానే వరుసగా ఎమ్మెల్యేల చేరికలు కాంగ్రెస్ పార్టీలో ఉంటాయని చెబుతున్నారు. గతంలో రేవంత్ రెడ్డి తో కలిసి పని చేసిన నాయకులు పార్టీ మారబోతున్నారని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పార్టీ మారే నాయకులతో ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయని చెబుతున్నారు.

రేవంత్ హైదరాబాద్ రాగానే ప్లాన్ అమలు

ఇందులో ఒక మాజీ మంత్రి కూడా ఉన్నట్టుగా ప్రచారం జరుగుతున్న వేళ చివరి నిమిషం వరకు సస్పెన్షన్ కొనసాగించే అవకాశం ఉన్నట్టు సమాచారం. సీఎం రేవంత్ హైదరాబాద్ రాగానే రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చిన రేవంత్ రెడ్డిని అభినందిస్తూ వరుసగా హడావిడి చేయాలని ప్లాన్ చేసిన కాంగ్రెస్ నాయకులు ఇదే సమయంలో రేవంత్ ప్లాన్ లో భాగంగా బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఇవ్వాలని కూడా నిర్ణయించినట్టు తెలుస్తుంది.



కేసీఆర్ కు చెక్ పెట్టనున్న రేవంత్

గ్రేటర్ హైదరాబాద్ నుండి ముగ్గురు ఎమ్మెల్యేలను రోజుకు ఒక్కొక్కరు చొప్పున పార్టీలో చేర్చుకోపోతున్నట్టు ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ లో చర్చ జరుగుతుంది. తమపై మాటల దాటిన పెంచిన బీఆర్ఎస్ నేతలకు, అధినేత కేసీఆర్ కు చెక్ పెట్టే బిగ్ ప్లాన్ లో రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. మరి ఇది ఏ మేరకు వర్క్ అవుట్ అవుతుందో వేచి చూడాలి.

# ఏపీలో చర్చ మొదలైంది

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు సంధించారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో మోసమే కనిపిస్తోందని వైఎస్ జగన్ అన్నారు. అధికారంలోకి రావడానికి చంద్రబాబు ప్రజలకు ఎన్నో ఆశలు చూపించారని, సూపర్ 6 పేరుతో మోసగించాడని విమర్శించారు. అందలం ఎక్కాక ప్రజలను ఇప్పుడు హామీలను అమలు చేయలేమంటూ చేతులెత్తేశాడని ధ్వజమెత్తారు. మాడుగుల నియోజకవర్గ ఎంపీటీసీలు, జడ్పీటీసీలతో తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్ని ఆర్థిక సంక్షోభ పరిస్థితులు తలెత్తినప్పటికీ.. తమ ప్రభుత్వం ఎలాంటి సాకులు చూపలేదని వైఎస్ జగన్ గుర్తు చేశారు. మాట తప్పకుండా మేనిఫెస్టోనే అమలు చేశామని పేర్కొన్నారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించామని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకోసం కట్టుబడి పనిచేశామని, ప్రతి ఇంటికీ మంచి చేశామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ మంచే శ్రీరామ రక్ష అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు చేస్తోన్న మోసాలు ప్రజల ఆగ్రహానికి దారితీస్తాయని పేర్కొన్నారు. వైఎస్ జగన్.. ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఇప్పటికే రైతు భరోసా, స్కూళ్లకు వెళ్తున్న ప్రతి పిల్లాడి తల్లులకు అమ్మ ఒడి, సున్నావడ్డీ, విద్యాదీవెన కింద ఫీజురియింబర్స్ మెంట్, వసతి దీవెన, మత్స్యకార భరోసా, వాహన



మిత్ర, నేతన్న నేస్తం.. వంటి పథకాల కింద నిధులు లబ్దిదారులకు అందేవని, ఈ చర్చ ప్రజల్లో మొదలైందని జగన్ అన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలాఖరు లోపలే వాటిని మంజూరు చేశామని జగన్ చెప్పారు. తమ ప్రభుత్వం లేకపోవడతో ఇవేమీ అమలు కావట్లేదని, ఇంటికే వచ్చి పథకాలు అందించే పరిస్థితి లేదని అన్నారు. జన్మభూమి కమిటీలు చుట్టూ, తెలుగుదేశం నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. స్కూళ్లల్లో టోఫెల్ పీరియడ్‌ను ఎత్తేశారని జగన్ అన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోన్నారంటూ ధ్వజమెత్తారు. విద్యాకానుక పంపిణీ అస్తవ్యస్తమైందని, ట్యాబులు కూడా ఇస్తారన్న నమ్మకం లేదని చెప్పారు. మధ్యాహ్న భోజనంలో ప్రతిరోజూ ఒక మెనూ కూడా ఏ మాత్రం అమలు కావట్లేదని పేర్కొన్నారు. ఇంగ్లిషు మీడియం చదువులు అటకెక్కే పరిస్థితి నెలకొందని, ఆరోగ్య శ్రీ కింద ఒక్కపైసా ఇవ్వట్లేదని, ఇప్పటికే 1,600 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని జగన్ అన్నారు. శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని, రెడ్‌బుక్ పాలన నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కక్ష తీర్చుకునే వారిని చంద్రబాబు మరింత పోత్సహిస్తోన్నారంటూ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తోన్న మోసాలన్నింటినీ ప్రజల్లో చూస్తోన్నారని, వారిలో ఆగ్రహం మొదలవుతోందని జగన్ అన్నారు. మళ్లీ వైఎస్ఆర్సీపీ ఘన విజయాన్ని సాధిస్తుందనే ధీమాను వ్యక్తం చేశారాయన. ఈ అయిదు సంవత్సరాల్లో పార్టీ నాయకులను వేధింపులకు గురి చేస్తారని, ఎంతగానో కష్టపెడతారని మండిపడ్డారు. 16 నెలలు జైలు శిక్షే దీనికి నిదర్శనమని చెప్పారు.

## ఏపీలో మహిళలకు మరో పథకాన్ని ప్రారంభిస్తున్న చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యతనిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు ప్రజలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపాయి. దీంతో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా సంక్షేమ పథకాలను కొనసాగించక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ఏపీలో పలు పథకాలను ప్రవేశపెడుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం తాజాగా మహిళలకు మరో పథకాన్ని తీసుకొచ్చింది.

ఉత్తమమైన విధానాన్ని ప్రవేశపెట్టాలి :- వైద్య, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం అమలు చేసిన ఉత్తమమైన విధానాలను తిరిగి ప్రవేశపెట్టాలన్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు కొన్ని సూచనలు చేశారు. ఎన్టీఆర్ బేబీ కిట్లను తల్లులకు అందించాలని చంద్రబాబు ఆదేశాలు జారీచేశారు. 2016లో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ బేబీ కిట్లను ప్రారంభించిందని, మహిళలు ప్రసవమైన తర్వాత పుట్టిన పిల్లలకు ఎటువంటి ఇన్ ఫెక్షన్ సోకుండా ఉండేందుకు బేబీకిట్లను అందజేసింది. ఇందులో చేతులు శుభ్రం చేసుకునే లిక్విడ్, దోమతెర గొడుగు, న్యాప్ కిన్లు, చిన్న పరుపు, బేబీ సోప్ ను కిట్ల రూపంలో బాలింతలకు అందించేవారు. వైసీపీ కొన్నాళ్లు అమలుచేసి ఈ పథకానికి తర్వాత స్వస్తి చెప్పింది.

తానే నేరుగా సందర్శిస్తా :- ఫీడర్ అంబులెన్స్ కు, సాధారణ అంబులెన్స్ కు మధ్య అనుసంధానం పెంచాలని, ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన బెడ్ షీట్లు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో పీపీపీ విధానంలో ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు పీపీపీ ఆసుపత్రులను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తామన్నారు. ఏపీలోని అన్ని ఆసుపత్రుల పనితీరు దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా ముందుండాలన్నారు. ఫీడర్ అంబులెన్స్ లు వెళ్లగలిగినప్పటికీ ఆ ప్రాంతాలకు తీసుకువెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తే తానే ఆ ప్రాంతాలను సందర్శిస్తానన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి మేల్కొన్నందుకు సంతోషం: కేటీఆర్

హైదరాబాద్ :రాష్ట్రంలో గురుకులాల పనితీరు, పరిశుభ్రతపై పార్టీ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటనతో ప్రభుత్వంలో చలనం వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ హాస్టళ్ల బాటపట్టింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల హాస్టల్‌కు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ.. గురుకుల స్కూళ్ల సమస్యలపై మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. 8నెలల్లో కలుషిత ఆహారంతో 500 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. నిన్న బీబీపేట పాఠశాలలో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజన వసతి కల్పించాలి. పాఠశాలల్లో వసతులు, సమస్యలను పరిష్కరించాలని కేటీఆర్ కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1000కు పైగా గురుకులాల్లో ప్రాణనష్టం జరగకుండా.. ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు డిప్యూటీ సీఎం, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నానని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## రూ.5 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

మొదటి పేజి తరువాయి

ఇటీవల ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలోనే మంగళవారం పాఠశాలకు వచ్చిన భట్టి.. పరిసరాల్లో కలిగిదిరుగుతూ పరిశీలించారు. గురుకులంలో చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల మృతి బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చనిపోయిన పిల్లల కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం పాఠశాలల పట్ల చూపిన నిర్లక్ష్యమే ఇందుకు కారణమని అన్నారు. పెద్దాపూర్ గురుకులంలో మిగిలిపోయిన పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పాఠశాలనే కాదని.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో డిప్యూటీ సీఎం భట్టి వెంట మంత్రి పొన్నం ప్రభాకర్, జీవన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ ఉన్నారు.

## కాకినాడ పోర్టు ఏ ఒక్క కుటుంబానిదీ కాదు

మొదటి పేజి తరువాయి

కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న బియ్యం రవాణా అంశంపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. నాదెండ్ల మనోహర్ తాజాగా కాకినాడ యాంకరేజి పోర్టు వద్ద చెక్ పోస్టును తనిఖీ చేశారు. ముఖ్యమంత్రితో చర్చించి రేషన్ మాఫియా అక్రమాలపై విచారిస్తామని చెప్పారు. సీఐడీ గానీ, మరే ఇతర సంస్థతో గానీ విచారణ చేయిస్తామని తెలిపారు. తనిఖీలు చేపడితే ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతామని కొందరు వ్యాపారులు బెదిరిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, న్యాయబద్ధంగా వ్యాపారం చేస్తామంటే ఎవరూ అడ్డుకోరని, ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని నాదెండ్ల పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేసే వ్యాపారాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించబోమని స్పష్టం చేశారు. చెక్ పోస్టుల ఏర్పాటు, తనిఖీల విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఉద్ఘాటించారు. కాకినాడ పోర్టు ఏ ఒక్క కుటుంబానిదీ కాదని, పోర్టును రేషన్ మాఫియాకు అడ్డాగా మార్చారని నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. యాంకరేజి పోర్టు వద్ద లారీలు ఎక్కువ సేపు ఆగకుండా మరో చెక్ పోస్టు ఏర్పాటు చేస్తామని, చెక్ పోస్టుల్లో మూడు షిఫ్టుల్లో ఉద్యోగులు ఉంటారని వివరించారు. తనిఖీ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూస్తామని చెప్పారు.

## చంద్రబాబు సంచలన నిర్ణయం.. విశాఖ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కూటమి దూరం

అమరావతి : ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానం కోసం జరగనున్న ఉప ఎన్నికకు దూరంగా ఉండాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో గెలవడం పెద్ద కష్టం కాదని, అయినప్పటికీ హుందా రాజకీయాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.చంద్రబాబు నిర్ణయంపై కూటమి నేతలు కూడా హర్షం వ్యక్తం చేశారు. సీఎం అత్యంత హుందాగా వ్యవహరించారని కొనియాడారు. కాగా, ఉప ఎన్నిక నామినేషన్ల గడువు నేటితో ముగియనుంది. కాగా, ఈ ఎన్నికలో జీవీఎంసీ కార్పొరేటర్లు, నర్సీపట్టణం, యలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. వీరిలో 60 శాతానికిపైగా వైసీపీ నుంచి గెలిచినవారే. అభ్యర్థిని పోటీకి నిలిపితే గెలిపిస్తామని టీడీపీ ఎమ్మెల్యేలు కొందరు ముందుకొచ్చినప్పటికీ అంత ప్రయాస అవసరం లేదని చంద్రబాబు భావించారు. ఒక్క ఎమ్మెల్సీ సీటు కోసం అంతమందిని ప్రత్యర్థి పార్టీ నుంచి సమీకరించాల్సిన అవసరం లేదని, దానివల్ల వచ్చే ప్రయోజనం కూడా ఏమీ లేదని చంద్రబాబు అభిప్రాయపడినట్టు తెలిసింది. ఇదిలావుంచితే, ఈ స్థానం నుంచి వైసీపీ తరఫున మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పోటీ చేస్తున్నారు.

## హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించిన...

### రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు






హైదరాబాద్, **(శుభోదయం న్యూస్ ):** బాంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం నాడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీలో పాల్గొన్న శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు మాట్లాడుతూ ప్రపంచంలో హిందువులకు రక్షణ కరువైందన్నారు. హిందువులకు అన్ని విధాల రక్షణ కల్పించాలని డిమాడ్ చేశారు. హైదవ సోదరులు యెలగందుల రాంచంద్రం, పనిధర్ శర్మ, దూబకుంట ప్రభాకర్, గంగిశెట్టి ఉమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ క్యాంప్ విజయవంతం

### టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్



రాజోలి, **(శుభోదయం న్యూస్ ):** రాజోలి మండల కేంద్రము పరిధిలోని మాన్ దొడ్డి గ్రామము లో మంగళ వారం జరిగిన టిబి క్యాంప్ విజయవంతంగా జరిగిందని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప



ఆదేనుసారం, రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యం లో టిబి క్యాంప్ ను నిర్వహించడం జరిగింది అని చెప్పారు, పచ్చర్ల, మాన్ దొడ్డి, నసనూరు, చిన్న ధన్ వాడ, పెద్ద దన్ వాడ గ్రామాలలో ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించి వారి నుంచి గళ్ళ ను సేకరించి గళ్ళ పరీక్ష కొరకు జిల్లా కేంద్రం నకు గళ్ళ డబ్బా లను తరలించడం జరిగిందని అన్నారు,52 మంది నుంచి గళ్ళ ను సేకరించామని ఆయన అన్నారు. గళ్ళ పరీక్ష లో టిబి నిర్ధారణ అయితే వారికి 6నెలల వరకు ఉచితంగా టిబి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు, ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్ సి డి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజు, రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, టిబి సూపెర్ వైజర్ శ్రీనివాసులు, గురుబసయ్య, హెచ్ ఈ ఓ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎం లు సుజాత, కిస్తమ్మ,, అంగన్ వాడి సూపర్ వైజర్ పుష్పలత, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగ ఫలితమే అఖండ భారత్ నిర్మాణం

### హర్ ఘర్ తిరంగా యాత్ర బైక్ ర్యాలీలో

### మోరే రవీందర్ రెడ్డి, చెవ్వ శేషగిరి యాదవ్



మొగుళ్ళపల్లి, **(శుభోదయం న్యూస్ ):** మహనీయుల త్యాగ ఫలితమే అఖండ భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్ లు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు వీరోచిత పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితమే మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిందని, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన అలాంటి మహనీయులను స్మరించుకొని..భారతీయులలో దేశభక్తిని పెంపొందించడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా బిజెపి నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించి..అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి..పూలమాల వేసి..ఘనంగా నివాళులర్పించిన అనంతరం సామూహికంగా వందేమాతర గీతాలాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రవీందర్ రెడ్డి, శేషగిరి యాదవ్ లు మాట్లాడారు. దేశంలోని పౌరులందరూ కులాల కతీతంగా, మతాలకతీతంగా ఐకమత్యంతో భారతదేశ అభివృద్ధికి కంకణ బద్ధులు కావాలని, మతాల కుంపటిలో చిచ్చు రగిల్చే కుహనా లౌకిక వాదుల కుట్రల బారి నుండి మన దేశాన్ని రక్షించుకునేందుకు..మనమంతా భారతదేశ అభ్యున్నతికి పాటుపడే వారి నాయకత్వాన్ని ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి రవీందర్, సామల మధుసూదన్ రెడ్డి, బత్తిని శ్రీధర్ గౌడ్, బండారి శ్రీనివాస్, సమ్మోజి భాస్కర్, రాస బిక్షపతి, రేపాల శ్రీనివాస్, తూముల సురేష్, శ్రీరామ్ కుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జి పులి వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, చిలుముల రాజేంద్రప్రసాద్, జలంధర్, బోయిని కుమారస్వామి, ఊరుకొండ ఓదెలు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఐసి రామగుండం బ్రాంచ్ కార్యాలయంలో

## కేరళ వరద సహాయ నిధి వసూలు




గోదావరిఖని టౌన్, **(శుభోదయం న్యూస్ ):** సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేరళ రాష్ట్రంలో కొండ చరియలు విరిగిపడి వరద భీభత్సం మూలంగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన వయనాడ్ ప్రజానీకానికి సహాయం అందించడంలో భాగంగా ఎల్ఐసి, రామగుండం బ్రాంచ్ కార్యాలయ సిబ్బంది నుండి రు.4126/-విరాళాలు సేకరించడం జరిగింది. సిఐటియు ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ సేకరించిన ఈ డబ్బును జిల్లా కమిటీ నుండి రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి మాట్లాడుతూ, కేరళలోని వయనాడులో కొండ చర్యలు విరిగి వరద బీభత్సం జరగడం వల్ల ఇప్పటికే 400 పైగా మరణాలు సంభవించడంతోపాటు వేలాదిమంది క్షతగాత్రులు అయ్యారు. ఇంకా 100 మందికి పైగా ఆచూకీ తెలియలేదు. మూడు గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. అపారమైన ఆస్తి నష్టం జరిగింది. ఇలాంటి పరిస్థితులలో వయనాడ్ ప్రజలను ఆదుకోవడంలో భాగంగా సహృదయంతో రామగుండం ఎల్ఐసి సిబ్బంది స్పందించి విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# పిల్లల మనసుని నిర్బంధించ వద్దు

### తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం




భువనగిరి, **(శుభోదయం న్యూస్ ):** పిల్లలు చదువులో బాగా రాణించాలంటే వారి ఏకాగ్రత ఇతర వ్యాపకాలపై వెళ్లకుండా దృష్టిని కేంద్రీకరించాలని, చదువుల పేరిట వారిని మానసిక సంఘర్షణలకు గురిచెయొద్దని, పిల్లలకు వయసుకు మించిన నాలెడ్జ్ కోసం నిర్వహించే బలవంతపు చదువులు వారి మానసిక స్థిరత్వాన్ని కోల్పోయేలా చేస్తాయని. ఎట్టి పరిస్థితుల్లోనూ చదువుల కోసం పిల్లల మనసుని నిర్బంధించ వద్దని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. మంగళవారం భువనగిరి లోని స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో వివిధ పాఠశాల విద్యార్థుల మానసిక స్థిరత్వాన్ని పెంచేందుకు జ్ఞాపక శక్తి, ఏకాగ్రత తోపాటు వారిలో సామాజిక విజ్ఞానం మరియు వినోదం కోసం నిర్వహించిన కార్యక్రమంలో



స్టూడెంట్స్ మెమరీ అండ్ కాన్సంట్రేషన్ స్పెషలిస్ట్, ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల జ్ఞాపక శక్తి, ఏకాగ్రతలను పెంచేందుకు పలు అంశాలపై డెమోనిస్ట్రేషన్ ప్రయోగాత్మకంగా బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు అందమైన బాల్యాన్ని ఆనందంగా గడిపేలా చూడాలని, పిల్లల పెంపకంలో కేవలం చదువుకే ప్రాధాన్యత ఇవ్వడం మంచిది కాదని, చదువుతో పాటు పలు సామాజిక బాధ్యతలు, ఆనందకర అంశాలు, క్రమశిక్షణ, సంస్కృతి సంప్రదాయాలు పాటించే విధంగా ఇంట్లో పరిస్థితులు పర్యావరణం శాంతియుత ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని అన్నారు. పిల్లల మైండ్ యాక్టివ్ ఉండేందుకు షార్ప్ మైండ్ గేమ్స్ తో పాటు శారీరక శ్రమను కలిగించే ఆటలు నేర్పించాలని, మొబైల్, ఇంటర్నెట్, ఆన్ లైన్ ఆటలకు దూరంగా ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపక శక్తి ఏకాగ్రతలపై మెమరీ కాంటెస్ట్ మరియు మెమరీ గేమ్ నిర్వహించారు. మెమరీ గేమ్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డు లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా హై స్కూల్ కరస్పాండెంట్ సురేష్, హెడ్ మాస్టర్ సుధీర్, జీనియస్ హై స్కూల్ నుండి శ్రీకాంత్, కృష్ణ, సాధన హై స్కూల్ కరస్పాండెంట్ ధనపరెడ్డి, సెంట్ అగ్నిస్ హై స్కూల్ లస్సీ, మరియు ప్రశాంతి హై స్కూల్, దివ్య భారతి హై స్కూల్, విద్యాజ్యోతి హై స్కూల్, ఇండియా మిషన్ హై స్కూల్, రైన్ బో న్యూ ప్రెసిడెన్సీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల కోసం విజ్ఞానమైన మ్యాజిక్ షోను ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజాలికుడు మెజిషియన్ రామకృష్ణ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

# ముస్లింల అరాచకాలను ప్రపంచ దేశాలు ఖండించాలి

### ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య గౌడ్




హైదరాబాద్, **(శుభోదయం న్యూస్ ):** బంగ్లాదేశ్ లో ఇస్లాం జామిద్ ముసుగులో ముస్లింలు మారణ హోమం సృష్టిస్తూ..అమాయకులైన హిందువులను, హిందువు మహిళలను టార్గెట్ చేస్తూ..అత్యాచారాలు, హత్యలు, వేధింపులు..చిన్నపిల్లలను సైతం చూడకుండా చంపి వేస్తున్నారని, ముస్లింల అరాచకాలను యావత్ ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ఎస్ఎస్ కార్యవాహ బుర్ర సదయ్య గౌడ్ అన్నారు. మంగళవారం బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణ హోమానికి నిరసనగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో వ్యాపారస్తులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య గౌడ్ మాట్లాడారు. హిందువునని జీవించండి.. హిందువులుగా ఒక్కటై గర్జించండి అని ఆయన పిలుపునిచ్చారు. హిందువులు అయితే చాలు వారిపై అరాచకంగా దాడులు చేస్తూ..మహిళలపై గ్యాంగ్ రేప్ లు చేస్తూ..చిన్నపిల్లలను సైతం వదలకుండా..మృగాల్లాగా వెంటపడుతూ చంపి వేస్తున్నారన్నారు. ఇది యావత్ ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించి..ముస్లింల అరాచకాలను అరికట్టేందుకు ప్రపంచ దేశాలు ఒక్కటై తీవ్రవాద దేశాలను అణచివేయాలని ఆయన కోరారు. అలాగే మన భారతదేశం అన్ని మతాలను, అన్ని కులాలను గౌరవిస్తూ..అనుకూలంగా ఉంటూ..సోదర, సోదరీ భావంతో అభివృద్ధియే ఏజెండాగా ముందుకు సాగుతుంటే..ఈ దేశంలో మతాల మధ్యన, కులాల మధ్యన చిచ్చుపెట్టి జాతీయ వాదాన్ని దెబ్బతీసే కుట్రలు చేస్తూ..భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొందరు కుహనా లౌకికవాదులు విదేశీ ఉగ్రవాదులతో చేతులు కలుపుతున్నారని, దేశంలో అల్లర్లను సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని బుర్ర సదయ్య గౌడ్, మండిపడ్డారు. ఈ తరుణంలో భారత్ లోని హిందువులంతా ఏకమై ఆనాడు స్వామి వివేకానంద చెప్పినట్లుగా హిందువునని జీవించు..హిందువులుగా గర్జించి మన అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన దేశ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవడంలోనే మన దేశ సమైక్యత భావం ఇమిడి ఉన్నదని, హిందువులంతా సమైక్యతగా ఉంటేనే బంగ్లాదేశ్ లో జరిగేటటువంటి మారణ హోమాలు జరగకుండా ఉంటాయన్నారు. అందుకే ఇప్పటికైనా హిందువులంతా సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు కనుకుల లక్ష్మారెడ్డి, బుర్ర వెంకటేష్ గౌడ్, చెక్క నర్సయ్య, గుండా సురేష్, వేల్పుల రాజ్ కుమార్, కసిరెడ్డి తిరుపతిరెడ్డి, మాచర్ల రఘు, కంచ కుమార్, స్వామి, మైదం శ్రీకాంత్, మాసు రమేష్, రాకేష్, తాటిపల్లి శ్రీనివాస్, చింతల రాజేందర్, కత్తుల ఐలయ్య, గోపగాని స్వామి, సారంగపాణి, మార్త అశోక్, కదం రాజు, రాయిని శ్రీనివాస్, గోపగాని రాజు, పిట్టల నాగరాజు, శ్రావణ్, వల్లాల ప్రవీణ్, ప్రభాకర్, తూముల జగదీష్, శ్రీహరి, కాల్వచర్ల కిషోర్, రంగుల బుర్ర తిరుపతి హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టాలి

### సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి. లక్ష్మీనారాయణ

### విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకం : మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హన్మకొండ, **(శుభోదయం న్యూస్ ):** విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో మోషన్ జూనియర్ కాలేజ్ ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. సెలబ్రేషన్స్ కు ముఖ్యఅతిథిగా సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి.లక్ష్మీనారాయణ హాజరై ప్రసంగించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి మంచి కళాశాలలో జాయిన్ చేయిస్తారని, దాన్ని విద్యార్థులు గుర్తుంచుకొని ఎప్పటికప్పుడు తమను తాము మెరుగుపరుచుకుంటూ..మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసేందుకు అనేక సాధనాలు మనకు అందుబాటులో ఉన్నాయని వాటిలో ముఖ్యంగా



మొబైల్ దానిని విద్యార్థులు రెండు సంవత్సరాలు పక్కకు పెట్టాలని సూచించారు. విద్యార్థులు తమతో తామే పోటీ పడుతూ..ఇంతకు ముందు కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు తాము నేర్చుకునే దానిని కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని, ఇష్టంగా నేర్చుకుంటే లక్ష్యాన్ని చేరుకోవడం సులభ మవుతుందన్నారు. టైం అనేది చాలా ముఖ్యమైనదని, ఏదైనా విషయంపైన పదివేల గంటలు శ్రద్ధ పెట్టగలిగితే దానిని సాధించడం చాలా సులువు అవుతుంది. కాబట్టి విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలలో 10,000 గంటలు తమ లక్ష్యం కోసం పనిచేసేలా కృషి చేయాలన్నారు. స్నేహితులను ఎన్నుకోవడంలో కూడా మంచి స్నేహితులను ఎంచుకోవాలని, ఎవరివల్ల అయితే మన విలువ పెరుగుతుందో..వారిని ఎంచుకొని పరీక్షలను పండుగలాగా చూడాలే గాని.. పరీక్షలంటే భయపడకుండా ఇష్టంగా సెలబ్రేట్ చేసుకునే విధంగా ఉండాలన్నారు. నిద్ర అనేది విద్యార్థులకు చాలా ముఖ్యం కనీసం ఏడు గంటలైనా నిద్రపోవాలని, రోజులో అరగంటైనా ఫిజికల్ ఎక్సర్సైజ్ చేయాలని సూచించారు. ఫిజికల్ ఎక్సర్సైజ్ చేయడం వల్ల శరీరం మెదడు రెండు ఉత్తేజపరిచి ఉత్సాహంగా మారుతామన్నారు. ఎప్పుడూ విద్యార్థుల మార్కులను అందరి ముందు డిస్ ప్లే చేయకుండా వ్యక్తిగతంగా పిలిచి మాట్లాడాలని అధ్యాపకులకు సూచించారు. మనం పుట్టిన ప్రాంతం..మనల్ని కన్న తల్లిదండ్రులు గొప్పగా చెప్పుకునే స్థాయికి ఎదిగి మనం చదువుకున్న కళాశాలకే ముఖ్యఅతిథిగా హాజరయ్యే విధంగా మారాలన్నారు. మన సంతకం ఆటోగ్రాఫ్ గా మారేలా కృషి చేయాలన్నారు. కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ..ఈ రెండు సంవత్సరాలు ఎవరైతే కష్టపడతారో వారు విజయం సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకొని జీవితాంతం చాలా ఆనందంగా గడుపుతారని..ఎవరైతే ఈ రెండు సంవత్సరాలు ఎంజాయ్ చేస్తారో వారు జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని, అందుకోసం ఈ రెండు సంవత్సరాలు విద్యార్థులు లక్ష్యాన్ని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్స్ చిద్ర గణేష్, శరత్, పేరుమాండ్ల అనిల్, కాలేజీ కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, సాహిల్ కత్యాల్, మోహన్ మంగళం, ప్రదీప్ పట్కార్, దమన్, అవినాష్, సురేందర్, కాలేజీ సిబ్బంది మురళి, రమేష్, సాగర్, రాజు, శశి, శివ, అరుణ్, రవళి, అరుణ, శిల్ప, మమత తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పూలమాలతో సన్మానం చేసిన-దండు నరేష్




(శుభోదయం న్యూస్ ): సుప్రీం కోర్ట్ లో ఎబిసిఏబీసీడీ వర్గీకరణ తీర్పును అమలు చేపించి తెలంగాణ గడ్డ మీద అడుగు పెట్టిన సందర్భంగా మాదిగల ఆకాంక్ష కోరిక వర్గీకరణ ఆ యొక్క తీరుపు కొరకు మాదిగల అభివృద్ధి కొరకు 30 సంవత్సరలు ఎన్నో పోరాటం చేసిన అన్న మంద కృష్ణ మాదిగ ఈ పోరాటంలో విజయం సాదించిన సందర్భంగా పూలమాలతో సన్మానం చేసిన దండు నరేష్

## మాతంగి నర్సయ్య విగ్రహం ఏర్పాటుకు వినతి పత్రం



రామగుండం, **(శుభోదయం న్యూస్ ):** రామగుండం కార్పొరేషన్ కమిషనర్ గారిని కలిసి స్థానిక రమేష్ నగర్ చౌరస్తాలో స్వర్గీయ మాజీ మంత్రివర్యులు మాతంగి నర్సయ్య గారి విగ్రహమును ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు తోట హరీష్ గౌడ్ మరియు మాదిగ జనచైతన్య సమితి దళిత నాయకులు కనుకుంట్ల రమేష్ గారు రామగుండం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. మాట్లాడుతూ స్వర్గీయ మాతంగి నరసయ్య గారు ఈ ప్రాంతంలో మేడారం నియోజకవర్గం నుండి మొదటి దళిత నాయకుడిగా అంచలంచలుగా ఎదుగుతూ ఈ ప్రాంతం నుండి మొదటగా వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మరియు కార్మిక శాఖ మంత్రిగా ఈ ప్రాంతానికి వారు ఎనలేని సేవలు అందించడంమే కాక అఖిలభారత గుడిసెల సంఘం సంస్థను స్థాపించి అనేక మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయించిన ఘనత స్వర్గీయ మాత నరసయ్య గారికి దక్కుతుందని, ఈ ప్రాంతంలో అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి అనేక మందికి రాజకీయ ఓనమాలు నేర్పించిన నాయకులు అని కొనియాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి ఆనాడు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా ఒక గుర్తింపు వచ్చినది అంటే స్వర్గీయ మాతంగి నర్సయ్య హయంలోనేనని తెలియజేశారు, అంతేకాకుండా ఎస్సీ మాదిగ ఉపకలాల హక్కుల కొరకై అరుంధతి సంస్థ ద్వారా అనేక పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరిగినదని దళితుల హక్కుల కొరకై ఎప్పుడు పరితపిస్తూ ప్రజాపక్షపాతిగా పేరు ప్రఖ్యాతలు గడిచిన ప్రజాసేవలకు అహర్నిశలు పాటుపడిన ప్రజా నాయకుడు స్వర్గీయ మాతంగి నరసయ్య గారు అని ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించినటువంటి అలాంటి నాయకున్ని నేటి తరంవారికి తెలిసేలా గుర్తింపునకు ఆయన యొక్క విగ్రహాన్ని స్థానిక రమేష్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేయవలసిందిగా వారు కోరడం జరింగింది. దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ గారు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగినది.

## "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనికుల సంఘం



రామగుండం,**(శుభోదయం న్యూస్ ):** స్థానిక మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద నుండి రాజేష్ టాకీస్ ప్రధాన చౌరస్తా వరకు బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికుల చేతుల మీదుగా జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఈ ర్యాలీలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేసి ప్రతి ఇంటిపై జాతీయ జెండాను పెట్టాలని మాజీ సైనికులు కోరారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సైనికుల సంక్షేమ సంఘం. పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎస్ గంగరాజు. ఈ శ్రీనివాస్. ఎన్ శంకర్. బి పోచన్న. రాధాకృష్ణ. అ. మొగిలి. వై హరినాథ్ రెడ్డి. బి మహేందర్. శ్రీ పాల్. రాజన్న.. మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ నేర్చుకుందాం!





ఒంగోలు, **(శుభోదయం న్యూస్ ):** ప్రకాశం జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆద్వర్యంలో స్థానిక కొత్తపట్నం రోడ్డులోని ట్రినిటీ హై స్కూల్ నందు "మ్యాజిక్ నేర్చుకుందాం" అను కార్యక్రమం జరిగింది. స్కూల్ కరస్పాండెంట్ కొప్పోలు సురేష్ అధ్యక్షతన మేజిషియన్ హరిరాం విద్యార్థినీ విద్యార్థులకు వివిధమైన మ్యాజిక్ అంశాలను వాటి వెనుక ఉన్న మెళకువలను నేర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొప్పోలు గాయత్రి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రినిటీ యాజమాన్యం మెజిషియన్ హరిరామ్ ను సన్మానించడం జరిగింది.

## ఆన్లైన్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించవచ్చు

### ఏఈ కోటేశ్వరరావు



కారంపూడి మండలం,**(శుభోదయం న్యూస్ ):** ఆన్లైన్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించే అవకాశం విద్యుత్ శాఖ అధికారులు కల్పించారని కారంపూడి ఏఈ కోటేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం ద్వారా విద్యుత్ వినియోగదారులు చెల్లింపులు చేశారు. కొంతకాలం వాటి ద్వారా చెల్లింపు ఆపేయడం జరిగింది. కాబట్టి యధావిధిగా మళ్లీ వాటితోనే విద్యుత్ వినియోగదారులు చెల్లింపులు జరుపుకునే విధంగా విద్యుత్ శాఖ అధికారులు సోమవారం సౌకర్యాలు కల్పించారని తెలిపారు. కాబట్టి మండలంలోని వినియోగదారులు ఎప్పటి లాగానే ఫోన్ పే, గూగుల్ పే, పేటియం ద్వారా ఆన్లైన్ చేసుకోవచ్చు అని తెలిపారు. కాబట్టి ఇది గమనించి మండలంలోని వినియోగదారులందరూ కరెంట్ బిల్లు చెల్లింపు చేయాల్సిందిగా అయన కోరారు.

# ఆగష్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభం అవడం శుభ సూచికం

విజయవాడ **(శుభోదయం న్యూస్ ):** సెంట్రల్ రిపోర్టర్ : అన్న క్యాంటీన్ దగ్గర సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు,టిడిపి పోలిట్ బ్యూరోసభ్యులు బోండా ఉమా, నాయకత్వంలో,బాలాజీ కన్స్ట్రక్షన్స్ దొడ్ల చిన్నారావు, ఆధ్వర్యంలో 250 మందికి మంది పేదలకు అన్నా క్యాంటీన్ భోజనాలు ఏర్పాటు చేయడమైనది. నియోజకవర్గ శాసనసభ్యులు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు, పాల్గొని స్వయంగా భోజనాలు వడ్డించి న అనంతరం మాట్లాడుతూ సెంటర్ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా 2014 నుండి 2019 వరకు నారా చంద్రబాబునాయుడు, నాయకత్వంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు, పేరుతో పేదలు ఉద్యోగులు,కార్మికులు,విద్యార్థులు ,యువత ,మహిళల ఆకలి తీర్చేందుకు పౌష్టిక ఆహారారం రూపంలో మధ్యాహ్నం భోజనం రూపంలో కేవలం 5.రూ లతో రోజుకి 15 రూపాయలతో బోజనం పెట్టినటువంటి చరిత్ర తెలుగుదేశం పార్టీదే అని.. 2019 నుండి అధికారంలోకి వచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి పేదల నోటి కాడ కూడుని లాగేసి,తినడానికి తిండి దొరకకుండా చేసిన అసమర్ధ పాలన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు నరకం చూపించాడు అని. తెలుగుదేశం పార్టీ మాత్రమే లక్షలాది మందికి ఈరోజు వాటిలో భాగమైన అన్నా క్యాంటీన్ ను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో గతంలో 6 అన్నా క్యాంటీన్లు ఉండేవి అని, వైసిపి ప్రభుత్వం పేదవాడి పొట్ట కొట్టేటువంటి విధముగా 2019 జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే తీసేసి ప్రజల కడుపు మీద కొట్టారు అని. ఆగష్టు 15 తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అందుబాటులో మూడు పూటలా భోజనం ఏర్పాటు చేసి వారి కడుపు నింపేటువంటి కార్యక్రమం తెలుగుదేశం ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు,పిరియ సోమేశ్వరరావు,సాంబ్రాణి అమర్నాథ్, సత్యాల చిన్నారవు, బత్తుల కొండ,పైడి శ్రీను,దాసరి ఉదయశ్రీ, దాసరి దుర్గారావు, సర్వేపల్లి అమర్నాద్ ,పత్రి శ్రీనివాస్,దొట్ట మురళి, మురళీకృష్ణ,విరస్వామి తదితరులు పాల్గొన్నారు.




# కావలిలో అబ్బురపరుస్తున్నమ నీయుల ఫోటోగ్యాలరీ

కావలి, **(శుభోదయం న్యూస్ ):** 100 అడుగుల ఎత్తులో కావలి పట్టణంలో నెలకొల్పబోతున్న జాతీయ జెండా వైపు కావలి నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్రప్రజలుఆత్రుతగాఎదురు చూస్తున్నారుకావలి పట్టణంలో 100అడుగులఎత్తులోజాతీయ జెండాస్థూపాన్ని కావలిఎమ్మెల్యే కావ్యక్రిష్ణారెడ్డి నెలకొల్పుతున్నారు ఆగష్టు15వతేదిన ఈజెండాను ఆవిష్కరించనున్నారు. ఎమ్మెల్యే కావ్యక్రిష్ణారెడ్డిపర్యవేక్షణలో స్వీయనిధులతో పనులు జరుగుతున్నాయి. కావలి పట్టణానికి ఒకగుర్తింపు తీసుకురావడానికి, విద్యార్థి దశ నుండే ప్రతిఒక్కరిలో జాతీయ భావంపెంపొందేలా ఈస్థూపాన్నినిర్మిస్తున్నారు. ప్రతిఒక్కరూఈప్రదేశాన్ని సందర్శించేలా ఐ లవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ ఏర్పాటుచేశారు.మాజీముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు,జాతిపితమహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లాకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు,గాన గంధర్వుడు ఎస్పి బాల







సుబ్రహ్మణ్యం,జాతీయగీతం రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్, మాతెలుగుతల్లి గేయ రచయిత శంకరం బాడి సుందరాచారి, వందేమాతరం గీతం రచయిత బకిమ్ చంద్ర చటర్జీ, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతీయ జెండా రూప కర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పీవి నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతి రావు పూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మథర్ థెరిస్సా, ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి చేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు, భారత దేశ నాల్గవ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి ఫొటోలతో పాటు, కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు బత్తినరామకృష్ణారెడ్డి,ఎల్లంపల్లి పెంచలయ్య,జిసుబ్బులునాయుడు,గొట్టిపాటికొండపనాయుడు, కలికి యానాది రెడ్డి, పాతళ్లపల్లి వెంగలరావు, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్ రావు,రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి,దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫోటోలను,కావలి ప్రముఖులైన ప్రముఖవిద్యావేత్త డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖసినీనటులు రాజనాలకాళేశ్వరరావు,తదితర ఫోటోల తోగ్యాలరీ ఏర్పాటుచేశారు.జాతీయ జెండాఏర్పాటుచేసే ప్రదేశంలో మంత్రినారాలోకేష్ గతటీడీపీ ప్రభుత్వహయాంలో అమృతృథకంపై లాన్చాపించగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని రాత్రికి రాత్రి ధ్వంసం చేయడం జరిగింది కూల్చిన చోటనేనిర్మించాలనేఉద్దేశ్యంతో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈ జాతీయ జెండా స్థూపాన్ని నిర్మించాడానికిపూనుకున్నారు. వాటర్ ఫాల్, కలర్ ఫుల్ లైటింగ్, సిట్టింగ్ పాయింట్ లతోకావలికి ఒక ఐకానిక్స్టా నిలవబోతుండటంతో కావలి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేటి నుండి శ్రీ అంగళ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూజలు!



టంగుటూరు,**(శుభోదయం న్యూస్ ):** నేటి నుండి 16 వ తేదీ బుధవారం వరకు మూడు రోజులు పాటు శ్రావణ మాస పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు టి గౌతమ్ చంద్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా టంగుటూరు ట్రంకు రోడ్డు వద్ద గల రావూరి సోమయ్య నగర్ లో వేంచేసియున్న శ్రీ అంగాళ పరమేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానంలో విశేష పూజా కార్యక్రమాల వివరాల గురించి ఆయన తెలియజేస్తూ 14 వ తేదీ బుధవారం :- ఉదయం 5 నిమిషాలకు సుప్రభాత సేవ,మంగళ వాయిద్య సేవ,మహాగణపతి పూజ,పుణ్య హవాచన,అమ్మవారి విశేష అభిషేకం, యోగిని దేవతల హెూమం,మహా మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ. సాయంత్రం 6 గంటల నుండి శ్రీ చక్ర సవా వరణ అర్చన,నవగ్రహ అష్ట భైరవ,సప్త మాతృక హెూమం,మహా మంత్రపుష్పం,తీర్థప్రసాద వితరణ. 15 వ తేదీ గురువారం :- ఉదయం 9 గంటల నుండి మహా గణపతి పూజ,చండీ హెూమం,రుద్ర హెూమం,మంత్రపుష్పం. సాయంత్రం 6 గంటలకు రాజా శ్యామలాదేవి హెూమం,ధన్వంతరి హెూమం,మహా మంత్రపుష్పం,తీర్థప్రసాద వితరణ.16 వ తేదీ శుక్రవారం :- ఉదయం 9 గంటల నుండి వారాహి దేవి హెూమం,అష్టలక్ష్మి హెూమం,మహా మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ. సాయంత్రం 6 గంటల నుండి వరలక్ష్మి అమ్మవారి విశేష అర్చన,సామూహిక ముత్తైదువులచే వరలక్ష్మి వ్రతం జరుగునని,ఈ హెూమ కార్యక్రమాలన్నీ అర్చకులు ఆకుమాల మోహనా చారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు గౌతమ్ చంద్ తెలిపారు.

## పంచాయతీలకు పెద్దపీట వేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



బాపట్ల పట్టణం,**(శుభోదయం న్యూస్ ):** బాపట్ల పట్టణం జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ. కొణిదల పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు స్వాతంత్ర దినోత్సవానికి కార్యక్రమం ఘనంగా చేసుకోవటానికి 1990 సంవత్సరంలో స్వాతంత్ర దినోత్సవానికి పంచాయతీలకు చిన్న పంచాయతీకి.100 రూపాయలు పెద్ద పంచాయతీ 250 రూపాయలు కేటాయించి ఉన్నారు ఇప్పుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ. కొణిదలపవన్ కళ్యాణ్ ఈ సంవత్సరం 2024 ఆగస్టు 15వ తారీకు గురువారం జరుగుతున్న స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ఘనంగా చేసుకోవాలని చిన్న పంచాయతీకి 10.000 పెద్ద పంచాయతీలకు 25000 కేటాయించి స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులకు ఎంపీటీసీ జడ్పిటిసి లకు ప్రజలందరినీ అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాలు కోవాలని ప్రత్యేకంగా మాజీ సైనికులను పారిశుధ్య కార్మికులకు వారికి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారికి గౌరవ సన్మానం చేయాలని తెలియజేశారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ అవగాహన కార్యక్రమం



బాపట్ల పట్టణం,**(శుభోదయం న్యూస్ ):** బాపట్ల పట్టణం78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగ కార్యక్రమం పై అవగాహన కల్పించడం కోసం బాపట్ల పట్టణం లోనీ మున్సిపల్ హైస్కూల్ వద్ద నుండి హర్ ఘర్ తిరంగా యాత్ర లో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, పట్టణ సిఐ. అహమ్మద్ జానీ .జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం,జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ హైస్కూల్ టీచర్స్ పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికిన.....

### తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు






యాడికి,**(శుభోదయం న్యూస్ ):** మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి తరలి వెళ్లారు. మంగళవారం ఢిల్లీ నుంచి హైదరాబాదు కి మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా యాడికి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఘన స్వాగతం పలికారు. ఏబిసిడి వర్గీకరణ కోసం మూడు దశాబ్దాల నిరంతర పోరాటానికి దక్కిన విజయంగా పేర్కొంటూ తాడపత్రి నియోజకవర్గం ఇన్చార్జి ఎంపీ పుల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి నియోజకవర్గ కో ఇన్చార్జి రాజారత్నం తాడపత్రి టౌన్ అధ్యక్షులు జీ నరసింహులు యాడికి మండల అధ్యక్షులు ఎన్ సూర్యుడు ఉపాధ్యక్షులు గాంధీ, కోనప్పలపాడు శివుడు,రాజుకుల్లయప్ప, పెద్దిరాజు, నారాయణస్వామి, మనోహర్ ,కుల్లాయప్ప, బాబయ్య, పెద్ద పడమల జన, కమలపాడు గ్రామం వెంకటరమణయ్య, వెంకటేష్, రవి, శీను, వెంగన్న పల్లి గ్రామం నుంచి రంగడు, శంకర్, పెద్దపుల్లప్ప, చిన్నపుల్లప్ప, నాగేష్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పటల్ ను ఆకస్మిక తనిఖీలు చేసిన

### ఆర్డీఓ రమణ కాంత్ రెడ్డి



కారంపూడి మండలం,**(శుభోదయం న్యూస్ ):** కారంపూడి ప్రభుత్వ హాస్పటల్ ను గురజాల ఆర్డిఓ రమణ కాంత్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన ప్రభుత్వ హాస్పటల్ లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలం కాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం ఒప్పిచర్ల గ్రామంలో రెండు డయేరియా కేసులను గుర్తించారు. వారికి మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ డయేరియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీరుని త్రాగాలని ఆయన సూచించారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలంటూ ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ .. ప్రజలకు డయేరియా వ్యాధిపై అవగాహన కల్పించాలంటూ అధికారులకు సూచించారు. ప్రతిరోజు గ్రామాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

## తనకల్లు మండలంలో భారీ వర్షం

తనకల్లు,**(శుభోదయం న్యూస్ ):** శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది ఈ వర్షానికి కరెంట్ స్తంభాలు నేలకు ఒరిగాయి.రాత్రి కురిసిన వర్షం కారణంగా మబ్బువారిపల్లి వద్ద వందమనేరు మోరి దగ్గర దారికి అడ్డంగా పడిపోయిన విద్యుత్ స్తంబాలు విద్యార్థులు, ఆటోలు, ద్విచక్ర వాహన దారులు చాలా ఇబ్బంది పడుతున్నారు విద్యుత్ స్తంబాలు వెంటనే రోడ్ కు అడ్డము లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# యాడికి లోని ఆలయాలను సందర్శించిన

## డి.ఎస్.పి జనార్ధన్ నాయుడు



యాడికి,(**శుభోదయం న్యూస్** ): మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని మంగళవారం తాడపత్రి డిఎస్పి జనార్ధన నాయుడు కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. శ్రావణ మాస రెండవ మంగళవారం సందర్భంగా శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ప్రధాన అర్చకులు హరి స్వామి, ఈవో, యాడికి సీఐ నాగార్జున రెడ్డి, డిఎస్పి జనార్ధన్ నాయుడు కుటుంబానికి స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడిలో పూజల అనంతరం మెయిన్ బజార్లో వెలసిన పెద్దమ్మ గుడి ఆలయాన్ని కూడా దర్శించడం జరిగింది. పెద్దమ్మ గుడి ఆలయ అభివృద్ధి కమిటీ డిఎస్పి జనార్ధన్ నాయుడుకి స్వాగతం పలికి పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద పంపిణీ చేసి డిఎస్పి జనార్దన్ నాయుడుకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా ఆలయ కమిటీ వారు పాల్గొనడం జరిగింది.

# మొక్కలు నాటండి, పర్యావరణాన్ని కాపాడండి

## స్టార్ పారడైజ్ విద్యార్థులు



యాడికి,(**శుభోదయం న్యూస్** ): మండలంలోని స్టార్ ప్యారడైజ్ హై స్కూల్ నందు నిర్వాహకులు విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు భవిష్యత్ తరాలకు ఎంత అవసరమనే విషయాన్ని పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమము చేపట్టినట్లు స్కూల్ నిర్వాహకులు తెలియజేశారు. అంతేకాకుండా చెట్ల ఆవశ్యకత గురించి పలు విషయాలను పిల్లలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నాగేంద్ర, దాదాభాష, శ్రీరంగ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొక్కంటి క్రాస్ లో వర్షపు నీరు బీభత్సం

## ప్రైవేటు నర్సరీ పూర్తిగా ధ్వంసం


## దెబ్బతిన్న రోడ్లు పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు



తనకల్లు,(**శుభోదయం న్యూస్**): తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ నందు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి భారీగా వర్షం నీరు వచ్చి చేరి బీభత్సం సృష్టించింది. మరి ముఖ్యంగా కొక్కంటి క్రాస్ రోడ్డుకు ఇరువైపులా మట్టిని తొలి సైడ్ కాలవల హెూల్స్ బ్లాక్ అవడం వలన రోడ్డుపైన డివైడర్లు సైతం మునిగిపోయేలా వర్షపు నీరు వరదలా మారి ఇళ్లలోకి ప్రైవేట్ నర్సరీ లోకి ప్రవేశించడం వలన అటు నర్సరీ నిర్వాహకులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ఈ విషయం పై గత జూన్ నెలలో నేషనల్ హైవే డి ఈ గారికి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఎక్కడి వర్షం నీరు అక్కడే సైడ్ కాలవలలో చేరే విధంగా రోడ్డుకు ఇరువైపున ఉన్న మట్టిని తొలగించాలని లేనిపక్షంలో రోడ్డుపైనే ధర్నా చేయాల్సి వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు.

## సిఐ ఎం రామా నాయక్ ను సన్మానించిన

# డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి






ప్రకాశం జిల్లా బ్యూరో, (**శుభోదయం న్యూస్**): కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామా నాయక్ గుంటూరుకు బదిలీ ఐన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్థానిక సీఐ కార్యాలయం నందు రామా నాయక్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పామూరు సర్కిల్ పరిధిలో తక్కువ కాలమే విధులు నిర్వహించినా పామూరు మండల ప్రజల మన్ననలు పొందారని అన్నారు. సిఐను సన్మానించిన వారిలో యారవ శ్రీనివాసులు, డివి మనోహర్, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, సోమిశెట్టి వెంకటనారాయణ, ఆకుపాటి వెంకటేష్,పిడుగు శ్రీనివాసులు, కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, వాయినేని రాఘవ, నీరు కట్టు హరిబాబు, నీరు కట్టు నాయబ్ రసూల్,పాలపర్తి రమణయ్య, పాలపర్తి వెంకటేశ్వర్లు, షేక్ నాయబ్ రసూల్ పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఈనెల 19న గన్నవరం టిడిపి క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం

## క్యాంప్ కార్యాలయ పనులను పరిశీలించిన గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు







విజయవాడ రిపోర్టర్:(**శుభోదయం న్యూస్**): శుభోదయం న్యూస్: గన్నవరంలో నియోజకవర్గ స్థాయి టిడిపి క్యాంప్ కార్యాలయంను ఈ నెల 19వ తేదీ రాత్రి ముహూర్త సమయం 10:30 నిమిషాలకు ప్రారంభిస్తున్నట్లు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు క్యాంప్ కార్యాలయ భవనానికి రంగులు వేయటం పూర్తి కాగా.... ఫర్నిచర్ ఇతరత్రా ఏర్పాట్లను వేగవంతం గా సాగుతున్నాయి. క్యాంప్ కార్యాలయ పనులను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం స్వయం గా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయం లో పలు మార్పుల పై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ క్యాంప్ కార్యాలయం దోహదపడుతుందని అన్నారు. ప్రజల రద్దీ దృష్ట్యా ప్రస్తుతం గన్నవరంలో ఉన్న కార్యాలయం సరిపోకపోవడంతో ... మరో పెద్ద భవనం కు ఈ క్యాంప్ కార్యాలయాన్ని మార్చుతున్నట్లు పేర్కొన్నారు . ఈ భవనంలో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు





తనకల్లు,(**శుభోదయం న్యూస్** ): శ్రీ సత్య సాయి జిల్లా, తనకల్లు మండలంలో జన జాగృతి సంస్థ ఆధ్వర్యంలో రాయలసీమ వాటర్



ప్రోగ్రాం అమలు చేస్తున్న గ్రామాలను అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ప్రతినిధి అన్వర్ , వాసన్ సంస్థ ప్రతినిధి శ్రీ చంద్రశేఖర్ విజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్పురి వారి పల్లెలో జరుగుతున్న ఈ పి ఆర్ ఏ కార్యక్రమాన్ని పరిశీలించి సి ఆర్ పి లకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రాగినేపల్లిలో లక్ష్మీపతి రెడ్డి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన చెండుమల్లి పూలతోటను సందర్శించి రైతు అనుభవాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయాన్ని సాగు చేసేలా రాబోవు నాలుగు సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలియజేసినారు. తరువాత తనకల్లు జన జాగృతి సంస్థ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సిఆర్పి లకు చేపట్టే కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రైతులు పెట్టే పంటలు నీరు లేకుండా ఎండిపోకుండా వాటర్ షేరింగ్ విధానంలో రక్షక తడులు ఇచ్చి పంటలు కాపాడుకునే ఏర్పాట్లు చేయాలని సూచించడం జరిగింది. అలాగే ఈ ప్రాంతంలో ఉన్న బీడు భూములన్నీ రైతులు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సాహకలను ఇచ్చి బీడు భూములు సాగు చేయించాలని సి ఆర్ పి లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం రాబోవు నాలుగు సంవత్సరాలు అమలవుతుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జన జాగృతి సంస్థ సీఈవో బలరాం . మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



స్టేట్ బ్యూరో,(**శుభోదయం న్యూస్**): గుంటూరు: దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రతీ హృదయం నిండాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఆగష్టు15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతీ ఇంటిపై త్రివర్ణపతాకం రెపరెపలాడాలని ఆయన అభిలాషించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదీకా అమృత్ మహెూత్సవం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఉన్న తపాలా కార్యాలయం ఎదుట మంగళవారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ దేశభక్తిని , పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం మేరకు తపాలా కార్యాలయాల్లో 25 రూపాయలకే పెద్ద జాతీయజెండాలు అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సైతం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతీ పల్లెలో , ప్రతీ బడిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపేందుకు సర్పంచ్ లకు గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా నిధులు విడుదల చేయటం హర్షణీయమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ పతాకాలను కాకుండా క్లాత్ తో చేసిన వాటినే ఉపయోగించాలని ఆళ్ళ హరి ప్రజలను కోరారు. బీజేపీ మహిళా నాయకురాలు జూపూడి భవాని మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరు మీద ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటాలని కోరారు. కార్యక్రమంలో రెల్లి సంఘ నేత సోమి ఉదయ్ కుమార్ , జనసేన నగర నాయకులు రాధాకృష్ణ , డివిజన్ అధ్యక్షుడు గుర్రాల ఉమ , నాజర్ వలి ,గోపిశెట్టి రాజశేఖర్ , తాడికొండ శ్రీనివాస్ , నరసింహ మూర్తి , లక్ష్మీనారాయణ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డ్రిప్పు స్ప్రింక్లర్ పై అవగాహన సదస్సు



సిద్ధవటం,(**శుభోదయం న్యూస్**): మంగళవారం నాడు ఏపీఎంఐపీ వారి ఆధ్వర్యంలో సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలోని పేరయ్యగారిపల్లె మరియు శివునిపల్లె గ్రామం లో డ్రిప్, స్ప్రింక్లర్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా రైతులకు డ్రిప్ రిజిస్ట్రేషన్ చేయటమే కాకుండా వాటికి సంబంధించిన విషయాలను విపులంగా వివరించడం జరిగింది.ప్రతి ఒక్క అర్హత ఉన్న రైతు డ్రిప్ లేదా స్పింక్లర్ లను దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎంఐపీ జిల్లా అనుసంధాన అధికారి ప్రగతి గారు తెలిపారు.ఆమె మాట్లాడుతూ 5 ఎకరా లోపు ఉన్న రైతులకు 90% సబ్సిడీ మరియు 5-10 ఎకరా ఉన్న రైతులకు 70% సబ్సిడీ ద్వారా రైతులకు డ్రిప్ అందజేయడం జరుగుతుంది.ఈ పద్ధతిలో దాదాపుగా 90-95% నీటిని ఆదా చేయటం జరగడమే కాకుండ నీటిని వేరు వ్యవస్థకు నేరుగా అందజేయడం జరగడం వలన మొక్క అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది అని తెలియజేశారు.అంతే కాకుండా 7 సంవత్సరాల క్రితం తీసుకున్న రైతులు కూడా ఈ పథకానికి అర్హులు అవుతారని తెలియజేయడం జరిగినది.కావున రైతులందరూ ఈ అవకాశాన్ని కచ్చితంగా వారి పరిధిలోని రైతు సేవ కేంద్రం ద్వారా వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం ప్రతినిధి ప్రేమ్ సందీప్,డ్రిప్ కంపెనీ వారు మరియు రైతులు పాల్గొన్నారు.

# "విద్యా మాఫియా" కబంధహస్తాలలో చిక్కుకున్న నేటి విద్యా విధానం

తనకల్లు,(**శుభోదయం న్యూస్**): ప్రస్తుత సమాజంలో విద్యా వ్యవస్థ ఎలా ఉందంటే, ఐఐటీ ల పేరుతో అబూత కల్పనాల సృష్టించి కేవలం "ఉద్యోగం కోసమే విద్య" అనే భ్రమలలోకి సమాజాన్ని నెట్టివేసి తల్లిదండ్రుల "ఆశల పల్లకిని" వ్యాపార తమ వ్యాపార సామ్రాజ్యం గా ఏర్పాటు చేసుకొని తమకబంధ హస్తాలలో విద్యా విధానాన్ని పిసికి వేస్తున్న తరుణంలో భావి భారత పౌరుల భవిష్యత్తు అంధకారంలో విలవల్లాడుతుంది.. పొద్దున 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బంధికానాల్లో బంధించి చెప్పే పాఠాల ఘోష "అంధకారమే" కానీలి "అభ్యుదయం" కాదు అని తెలుసుకునే లోపు అంతా అయిపోతాంది.ఈరోజు విద్యాలయాలు అంటే ఆటలు లేవు...అల్లరి లేదు.... బ్రతుకు తెరువు భరోసా నిచ్చే నీతి పాఠాలు లేవు...మాతృభూమి పట్ల మమకారం పెంచే చరిత్ర చెప్పుడు లేదు...సమాజం గురించి ఆలోచింప చేసి మానవత్వం పెంచే కళాకృతులు లేవు...గొంతెత్తి పాడగలిగే కొయిల పిల్లలు వున్న పాఠశాలలో వారి కళకు అవకాశం లేదు....మన సంస్కృతేంటొ వాల్లకు తెలియజేసే తెలుగు పంతుల్ల కు విలువ లేదు..అలిసిపొయేలా తమంత తాము ఆడుకునే సమయం లేదు... ఉన్నదల్లా ఒక్కటే మనీ ప్రియారిటి కమ్యూనిటీ.

## తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ

# మంత్రి ప్రభాకర్ తో ఆత్మీయ కలయిక మురళి గౌడ్



బాపట్ల పట్టణం,(**శుభోదయం న్యూస్**): బాపట్ల పట్టణం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభాకర్ అన్న బీసీల కుల సంఘాల పట్ల వారి సమస్యలు పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని మీ సమస్యలు ఏమైనా ఉంటే మీ సంఘ నాయకులు ద్వారా నాకు తెలియపరిస్తే తప్పనిసరిగా వారి సమస్య పరిష్కరించే దిశగా ప్రయాణం కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ నాయకులు బడుగు బలహీన వర్గాల నాయకులు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


# తహసిల్దార్, ఎంపీడీవోలకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు





ప్రకాశం జిల్లా బ్యూరో,(**శుభోదయం న్యూస్**): కనిగిరి నియోజకవర్గం పామూరు నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ జేవి రమణారావు, నూతనంగా అ బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో బి సురేష్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, షేక్ కాజా రహమతుల్లా, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, ఎన్ సాంబయ్య, దండి బోయిన మల్లికార్జున యాదవ్, మన్నం రమణయ్య, ఎం హుస్సేన్ రావు యాదవ్ తదితరులు ఉన్నారు.


# మండల సర్వసభ్య సమావేశం వాయిదా



సిద్ధవటం,(**శుభోదయం న్యూస్**): సిద్ధవటం మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మంగళవారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది మండల పరిధిలో ఉన్న ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి రాకపోవడంతో వాయిదా పడింది ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ ఎంపీడీవో జవహర్ బాబు డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ నూర్ మండల విస్తరణ అధికారి పులి రాంసింగ్ మండల విద్యాశాఖ అధికారి విలియం రాజు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై బాబు, ఏపీవో నరసింహులు ఏపిఎం వెంకటేశ్వర్లు వెటర్నరీ వైద్యాధికారి శివ శంకర్ హౌసింగ్ ఏఈ చెన్నయ్య వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు తదితర మండల శాఖ అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు మాట్లాడుతూ ఉదయం 10:30 నిమిషం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎంపీటీసీ సభ్యులు ఎవరు హాజరు కాలేదని సర్వసభ్య సమావేశానికి కోరం లేక వాయిదా వేశామని మండల సర్వసభ్య సమావేశం తదుపరి తేదీని త్వరలో ప్రకటించి మరోసారి నిర్వహిస్తామని ఆయన అన్నారు బొగ్గుడి వారి పల్లి ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి సంబంధించిన సర్క్యులర్ నోటీసు నాకు అందలేదని నాకు సమాచారం తెలియదని అన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మినారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన....

## అడ్వకేట్ తిరువీధుల శంకర్ ప్రసాద్



బాపట్ల పట్టణం, (**శుభోదయం న్యూస్**): బాపట్ల పట్టణం మంగళవారం ఉదయం సత్తెనపల్లిలో మాజీ మంత్రి వరులు మా గురువ్యలు శ్రీ కన్నా లక్ష్మినారాయణను మర్యాద పూర్వకంగా కలిసిన యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు టీడీపీ రాష్ట్ర నాయకులుఅడ్వకేట్ తిరువీధుల శంకర్ ప్రసాద్ టీడీపీ మాల మహానాడు నాయకులు కొర్రపాటి సురేష్, ఈమని చిట్టీ బాబులు కలసి ఎమ్మెల్యే లక్ష్మినారాయణ ఆఫీసులో ఆయనను కలసి శాలువా కప్పి, నోట్ బుక్స్ ఇచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచడం జరిగినది.

# మండల వ్యాప్తంగా దంచి కొట్టిన వానలు

తనకల్లు,(శుభోదయం న్యూస్): మండల పరిధిలోని సుమారు అన్ని గ్రామాలలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని చెక్ డ్యాములు, గుంతలు, వాగులు,



వంకలు,జలమయం అయ్యాయి. ముఖ్యంగా కోటపల్లి పంచాయతీ పరిధిలోని మబ్బువారిపల్లి సమీపంలోని వండమానేరు కల్వర్టు దగ్గర విద్యుత్ లైన్లు కూడిన పెద్ద లైన్ స్తంభాలు రహదారికి అడ్డంగా పడడంతో, అటువైపు వెళ్తున్న ప్రయాణికులు ఓకింత భయభ్రాంతులకు గురయ్యారు, అదేవిధంగా కొక్కంటి క్రాస్ లో నర్సరీలో భారీ వర్షం కారణంగా టమోటా బెడ్లు, డ్రిప్పు పైపులు కొట్టుకుపోయినట్లు నర్సరీ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు, చీటిమానపల్లికి చెందిన పురాతన ఇల్లులో జీవనం సాగిస్తున్న భజనమ్మ, మనవడు శ్రీకంఠం ఉన్న ఇల్లు పూర్తిగా నేలమట్టం అయినట్లు బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు, ఇల్లు పూర్తిగా కూలిపోయిన మాకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలనిఈ సందర్భంగా తెలిపారు. ఈతోడు నుండి హై స్కూల్ వెళ్లే దారి మధ్యలో ఉన్న మారకాయ గుంత నిండి వరద వెళ్తు ఉండడంతో పాఠషాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు, గ్రామంలో ఉన్న మూగ



జీవాలైన గొర్రెలు,మేకలు దాటించాలంటే కాపారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంతో బాలసంద్రం పంచాయితీకి చెందిన నల్లగుట్టపల్లి చెందిన కరీముల్లా ఇల్లు హైవే కి పక్కన ఉండడంతో, అంతకుమునుపు ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చే కాలువను పూడ్చినందువలన ఆ పైనుంచి వచ్చే నీళ్లన్నీ కూడా ఇంటిలోకి వచ్చి మోకాళ్ళ లోతు ఉండిపోయాయని, ఇంటి యజమాని కరిముల్లా అధికారులపై నిస్సహాయత వ్యక్తం చేశారు. అదేవిధంగా కొక్కంటి క్రాస్ మీదుగా బాలసముద్రం రైల్వే బ్రిడ్జ్ మోరీ కింద భారీ వర్షం నిలవడంతో అటువైపుగా వెళ్తున్న వాహనదారులు భారీగా ఇబ్బందులు పడుతున్నట్లు సమీప గ్రామస్తులు తెలియజేశారు,మండల అధికారులు అకాల వర్షానికి దెబ్బతినటువంటి ఇల్లును, విద్యుత్ స్తంభాలను, రైల్వే బ్రిడ్జ్ కింద నీటిని, దెబ్బతిన్న ఇండ్లను వెంటనే యుద్ధ ప్రాతిపదికన అధికారులు సందర్శించి ప్రజలకు న్యాయం చేయవలసిందిగా మండలంలోని అకాల వర్షంతో నిరాశ్రయులు అయిన బాధితులు అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై కదిలిన పిఓ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

### బూటకం గ్రామసభ తీర్మాణాలు సృష్టించేన వారిపై చర్యలు తీసుకోవాలి



స్టేట్ బ్యూరో,(శుభోదయం న్యూస్): అల్లూరి జిల్లా హుకుంపేట మండలం మండల కేంద్రంలో గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై ఆదివాసీ గిరిజన సంఘం అనేక మార్లు అధికార్లకు పిర్యాదు చేసినట్టు మండల కార్యదర్శి టి క్రిష్ణరావు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. అక్రమ నిర్మాణాలపై దర్యాప్తుకు వచ్చిన పిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లకు మరో మారు పిర్యాదు చేసిన గిరిజన సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై ఎట్టకేలకు కదిలిన ఐటిడిఏ పిఓ అభిషేక్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శర్మ లను గిరిజన సంఘం సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతరులు నిర్మించిన, నిర్మిస్తున్న నిర్మాణాల



అన్నింటిపైన తక్షణమే దర్యాప్తు జరిపించాలని వారు డిమాండ్ చేశారు. గిరిజనేతరుడు సోమలింగం ఒక్కరే అక్రమ నిర్మాణం చేయలేదన్నారు. మండల రెవెన్యూ కార్యాలయానికి సమీపాన,దర్జాగా వెలుగు కార్యాలయ స్థలాన్ని ఆక్రమించుకొని బుడ్డిగ కొండమ్మ నిర్మిస్తున్న నిర్మాణం పై అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పత్రిక ప్రకటన చూసి స్పందించినట్టు తెలియ జేసిన పిఓ,ఎస్డిసి లు పత్రికల్లో ప్రచురితం కానీ నిర్మాణాలు కూడా ఉందనే వాస్తవాలను గుర్తించాలన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ కి అతి సమీపాన అక్రమ నిర్మాణాలు జరిగిన అవి భాహ్య ప్రపంచానికి తెలియజెప్పే సాధనాలు, కొన్ని ప్రముఖ పత్రికలు ఎందుకో వాటిని బయట పెట్టలేదో అది వారికే తెలియాలి అన్నారు. దొడ్డి ప్రసాదు అనే గిరిజనేతర ఇప్పటికే 12 అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారన్నారు. షేక్ ఆలీ,షేక్ ఖాదర్, అదిన సంతోష్, బుడ్డిగ రమేష్,సాకెల శివ,షేక్ వహీద్ లు నిర్మిస్తున్న నిర్మాణాలు అధికారులకు ఎందుకు కనబడలేదన్నారు. అధికారులు తూతూ మంత్రంగా స్పందించి మామ అనిపించడమే తప్ప మరొకటి కాదన్నారు. కొంతమంది గిరిజన రాజకీయ నాయకులు ఈజి మనికి అలవాటుపడి బినామీల అవతార మెత్తుతున్నారన్నారు. భూటకం గ్రామసభ తీర్మానాలు పాత్రలు సృష్టించి అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారు. అలాంటి గిరిజన ద్రోహులకు ఆదివాసీ గిరిజన సంఘం త్వరలోనే వారికి తగిన గుణపాఠం చెబుతుందన్నారు. అక్రమ నిర్మాణాలపైన బూటకం గ్రామసభ తీర్మానలపైన పిఓ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సమగ్ర దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ రాజ్యలక్ష్మి,ఆర్ ఐ, విఆర్ఓ కొండబాబు సిబ్బందితో పాటు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు నరసింహ మూర్తి పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్రకు ధన్యవాదాలు తెలిపిన టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో,(శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు కేటాయించిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ డివి మనోహర్, మండల తెలుగు యువత అధ్యక్షులు ,ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డయోరియా నిజం కాదు
## ఖండించిన గ్రామపంచాయితీ సెక్రటరీ దీప్తి

విజయవాడ రూరల్ రిపోర్టర్,(శుభోదయం న్యూస్): కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం, పెదఆవుటపల్లి గ్రామంలో... నాలుగు రోజుల నుండి వచ్చే వార్తలలో డయోరియా,, విషజ్వరాలు ఉన్నాయన్న మాటలు నిజం కాదని గ్రామపంచాయతీ కార్యదర్శి దీప్తి అన్నారు. పెదఆవుటపల్లి గ్రామంలో వైరల్ ఫీవర్స్ మాత్రమే అతి తక్కువమందికి ఉన్నాయి. ఇద్దరికి మాత్రం టైఫాయిడ్ జ్వరాలు ఉన్నాయి. హెల్త్ సెంటర్ డాక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్ కూడా ఉందని చూపించారు. కాబట్టి డయోరియా గురించి గ్రామ ప్రజలు భయపడవలసిన అవసరం లేదని తెలిపారు. ఇంకా పరిశుభ్రత విషయానికి వస్తే...ఎప్పటికప్పుడు డ్రయిన్లు పూడిక తీయడం, వీధులను శుభ్రపరచడం, శానిటైజేషన్ చేయడం, ప్రతి 15 రోజులుకొకసారి హ్ ఎస్ ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం మరియు క్లోరినేషన్ చేయడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలో చెత్తను డంపింగ్ చేయడానికి సరైన ప్రదేశం లేదని, దీని గురించి పై అధికారులకు తెలియజేశామని గ్రామ పంచాయతీ కార్యదర్శి దీప్తి అన్నారు. మనం ఎంత చెత్త వేసినా గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రపరుస్తారు అనే అభిప్రాయంతో ఉన్నారని, శుభ్రపరచిన ప్రతిసారి.,మరుసటి రోజు నుండి మళ్లీ చెత్త వేయడం ప్రారంభిస్తున్నారని అన్నారు. మన ఇంటి చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే మనందరి ఆరోగ్యాలు బాగుంటాయని పెద్ద ఆవుటపల్లి గ్రామ ప్రజలకు సూచన ఇచ్చారు. పెద్ద ఆవుటపల్లి గ్రామంలో డయోరియా వ్యాధి ఉందని వచ్చే వార్తలలో నిజం లేదని, అదంతా అవాస్తవమని తీవ్రంగా ఖండించారు.



## శనగపూల ఆద్వర్యంలో కన్నా పుట్టినరోజు నోట్ బుక్స్ పంపిణీ



రాజుపాలెం, (శుభోదయం న్యూస్): సత్తెనపల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు,మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన సందర్భంగా పల్నాడు జిల్లా, రాజుపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనగపూల వెంకయ్య ఆద్వర్యంలో పెద నెమలిపురి గ్రామం ఎస్సీ కాలనీలోని ఎబిఎం స్కూల్ లో ఉచిత నోట్ బుక్స్,భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గుత్తా వెంకట్రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంగవరపు రామ్ లక్ష్మణ్ రావు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు ముప్పాళ్ళ హనుమంతరావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు నల్లగొర్ల నరసింహారావు చేతుల మీదగా ఉచితంగా నోటు బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు,అంగన్వాడీ పిల్లలకు కన్నా లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గణేష్ కుమారి,ఉపాధ్యాయురాలు పద్మజ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దాసరి నాగరాజు, బూత్ కన్వీనర్ వర్ల సామ్యూల్ గంధం నరసింహారావు,గాలి అచ్చారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నా పుట్టినరోజు అనాధాశ్రమంలో అన్నదానం



రాజుపాలెం,(శుభోదయం న్యూస్): సత్తెనపల్లి శాసనసభ్యుడు,మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా రాజుపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తోట నరసయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు ఆధ్వర్యంలో కొండమోడు వీరమ్మ కాలనీలో ఉన్న దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అనాధ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కు నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా తోట నర్సయ్య మాట్లాడుతూ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉందని, కన్నా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని,సత్తెనపల్లి నియోజకవర్గం కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజుపాలెం మండల అధ్యక్షుడు తోట నరసయ్య,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అంకాళ్ల ప్రభుదాసు,జనసేన పార్టీ మండల కార్యదర్శులు రుసుం వెంకటేశ్వర్లు, పసుపులేటి వెంకటేశ్వర్లు,రుసుం కోటేశ్వరరావు,కుంకలగుంట టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.


## తిరగలదిన్నె గ్రామ సమస్యలను
## డాక్టర్ ఉగ్రకు వివరించిన టిడిపి నాయకులు





ప్రకాశం జిల్లా బ్యూరో,(శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లోని తిరగలదిన్నె గ్రామంలోని మౌలిక వసతుల కల్పనపై కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి వివరించిన తిరగల దిన్నె టిడిపి నేతలు ఆవుల రవణమ్మ, బిల్డర్ బాల బ్రహ్మయ్య, పాడే వెంకటరత్నం, ఆవుల సుబ్బయ్య, మల్లెబోయిన కృష్ణయ్య పలువురు తిరగలదిన్నె టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లకు కోటి రూపాయలు విరాళం పెనుమత్స శ్రీనివాసరాజు




(శుభోదయం న్యూస్): ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న అన్నక్యాంటీన్లకు శ్రీలక్ష్మీ వెంకటేశ్వర డెవలపర్స్ సంస్థ రూ.1 కోటి విరాళం అందించింది. విజయవాడకు చెందిన ఎస్.ఎల్.వీ డెవలపర్స్ అధినేత పెనుమత్స శ్రీనివాసరాజు సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి రూ.1 కోటి చెక్కును అందించారు. రాబోయే ఐదేళ్ల పాటు అన్నక్యాంటీన్ కు కోటి రూపాయల చొప్పున విరాళం అందిస్తానని శ్రీనివాసరాజు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజును సీఎం చంద్రబాబు అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి
## చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



రామగుండం, (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శి పూసల తిరుపతి, శ్రీ జనక్ ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉదయం ఆయన నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా
## గంగారపు లింగమూర్తి ఘన సన్మానం సన్మానం



రామగుండం,(శుభోదయం న్యూస్): సింగరేణి కాలరీస్ షెడ్యూల్డ్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్ ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 1630/1982 ఆర్జీవన్ ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా గంగారపు లింగమూర్తి ఘనంగా వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సన్మానించడం జరిగింది. ప్రధాన కార్యదర్శి లింగమూర్తి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ను ఇంప్లిమెంటేషన్ చేయడంలో కార్మికుల ప్రమోషన్ విషయంలో కార్మికులకు రావాల్సిన హక్కుల విషయంలో అలాగే అధికారుల నుండి కార్మికుల వరకు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లి మన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారుఅదేవిధంగా సంస్థ ఇచ్చే సూచనలు పాటిస్తూ అభివృద్ధి పథంలో సింగరేణిని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తూ అలాగే కార్మిక హక్కులను సాధించడంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలియజేస్తూ, నన్ను ఇంత ఘనంగా సన్మానించిన నా కార్మిక సోదరులందరికీ పేరుపేరునా కృతాభివందనాల తెలియజేస్తూ, మీ సేవలో సదా ఉంటానని ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఆరెపల్లి రామచందర్, ఆర్జీవన్ ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య, కార్యదర్శి బడికల కృష్ణ, ఆకునూరు రాజశేఖర్, వడ్డేపల్లి తిరుపతి, దుర్గం శంకర్, పి రాయలింగ్, రంగస్వామి ఈదునూరి శ్రీనివాస్, సట్టు ఉదయ్ కిరణ్, దాట్ల ఉమెందర్, సురేష్ బాబు, ఉప్పులేటి తిరుపతి, తిప్పారపు రాజు, ఆర్జీవన్ ఏరియా అన్ని గనుల మరియు డిపార్ట్మెంట్ల నుండి అందరు పీట్ సెక్రటరీలు, మరియు ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## లోంక ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు

### అన్నదానం చేసిన దోమ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు శేరి అర్చిత రెడ్డి, రాంరెడ్డి



దోమ, (శుభోదయం న్యూస్): పరిగి మండల పరిధిలోని లోంకఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగ పూజలు నిర్వహించారు. లోంక క్షేత్రంలో ప్రతి మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అక్కడికి వచ్చే భక్తులకు ప్రతి వారం భక్తులు అన్నదాన కార్యక్రమం చేస్తుంటారు. అయితే ఈ వారం దోమ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు శేరి అర్చిత రెడ్డి,రాంరెడ్డి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూజలో భాగంగా ఉదయం ఆంజనేయ స్వామికి అభిషేకం, హారతీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి నియోజక వర్గంలోని ఆయా మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి సన్నిదిలో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమనీకి బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోంక క్షేత్ర అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో లోంకలో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్ఏడబ్ల్యు యూనియన్ కు
## ఐ. యన్.టి.యు.సి యూనియన్ మద్దత్తు




హైదరాబాద్,(శుభోదయం న్యూస్): ఈ నెల 30వ తేదీన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో జరబోయే యూనియన్ ఎన్నికల్లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఏడబ్ల్యు) యూనియన్ కు ఐ. యన్.టి.యు.సి యూనియన్ మద్దత్తు ప్రకటించింది. నిన్న రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన ఐ.యన్.టి.యు.సి నాయకులతో సమావేశమై తమ మహాకూటమి యూనియన్ కు మద్దత్తు ఇవ్వాల్సిందిగా కోరారు. ఐ.యన్.టి.యు.సి నాయకులు తమ అధిష్టానంతో మాట్లాడి తమ కార్యవర్గసభ్యులతో చర్చించిన అనంతరం యూనియన్ ఎన్నికల పోటీ నుండి తప్పుకొని మహాకూటమి అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కు బేషరతుగా మద్దత్తు ప్రకటించారు. వన్ ఇండస్ట్రీ వన్ యూనియన్లో భాగంగా తాము కూడా మహాకూటమి యూనియన్స్ అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్,ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, ఇండిపెండెంట్ ఎంప్లాయిస్ యూనియన్ కి సపోర్ట్ చేస్తున్నామని నాలుగు యూనియన్స్ కలిసి హెచ్ఏడబ్ల్యు యూనియన్ బ్యానర్ పై మషాల్ గుర్తు పై ఎన్నికల్లో పోటీచేస్తున్నాము అని హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యునియన్ (ఐ.యన్.టి.యు.సి) ప్రధానకార్యదర్శి కర్కనాగరాజు తెలిపారు.

## త్రివర్ణ పతాకముతో భారీ ర్యాలీ నిర్వహించిన
## బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి



గోదావరిఖని టౌన్,(శుభోదయం న్యూస్): స్థానిక మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ఆదేశాల మేరకు "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద నుండి రాజేష్ టాకీస్ ప్రధాన చౌరస్తా వరకు జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై వందేమాతరం అను నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాను పంపిణీ చేసి ప్రతి ఇంటి ఇంటికి జాతీయ జెండాను పెట్టాలని వారిని కోరారు అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి జరిపిన ప్రయాణం చాలా సుదీర్ఘమైనది మరియు కఠినమైనది, ఒక స్వతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పట్టుదలతో ఒక్క తాటి మీదకి వచ్చి.. మహాత్మ గాంధీ యొక్క హింసారహిత నిరసన నుండి భగత్ సింగ్ యొక్క నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు, ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తికి తోడ్పడారు. అణిచివేతను ఎదిరించిన వారి కథలు, దశాబ్దాల తరువాత కూడా, మన కళ్లలో కన్నీళ్లు తెప్పిస్తాయి. భావితరాలు స్వేచ్ఛ గాలి పీల్చేందుకు, ప్రాణాలు సైతం అర్పించేందుకు సిద్ధంగా ఉన్న యువకులు, యువతుల జ్ఞాపకాలు మనల్ని ఉద్వేగభరితులుగా మారుస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం అంటే, కేవలం గతాన్ని స్మరించడం మాత్రమే కాదు, భవిష్యత్తును నిర్మించడం. మనం స్వేచ్ఛలో బతకడానికి ఇచ్చిన స్వతంత్ర స్వేచ్చను మన తర్వాతి తరాలకు సంరక్షించేందుకు, సంరక్షించే బాధ్యత గురించి గుర్తుచేసే భావోద్వేగపూరిత అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంతు గౌడ్, చెన్నూరి అసెంబ్లీ ప్రభారి క్యాతం వెంకటరమణ,కోమల మహేష్,అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ మరియు మండల అధ్యక్షులు కొడూరి రమేష్,జనగామ భూమయ్య,గోపగాని నవీన్ గౌడ్,మిట్టపల్లి సతీష్,బానాల స్వామి,మామిడాల శ్రీనివాస్ నాయకులు మచ్చ విశ్వాస్, తడగొండ నరసయ్య, పిడుగు క్రిష్ణ,,పంగ రవి, మామిడి వీరేశం,కోమ్మ స్వామి,మేరుగు శ్రీనివాస్,అందె రాజ్ కుమార్, ఐత పవన్,ఈదునూరి చిరంజీవి,సిలివేరు అంజి,పల్లికొండ నర్సింగ్,పూర్ణచందర్,జక్కుల ప్రవీణ్,ఆకాశ్ గౌడ్, బియ్యాల మహేందర్,బొడ్డుపల్లి రంజిత్,బుంగ మహేష్,దాసరి ఉషాల్, నాగేంద్రబాబు, గంగరాజు, శ్రీను,శంకర్, మొగిలి,పద్మ ,అపర్ణ,సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిరుపేదల ఇళ్లను కూల్చివేసిన నగరపాలక సిబ్బంది



గోదావరిఖని టౌన్,**(శుభోదయం న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గంగానగర్ లో మున్సిపల్ అధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది 140 ఇండ్లను కూల్చి వేయడం జరిగింది. ఎస్ టి పి నిర్మాణం కోసం ప్రభుత్వం సేకరించిన 41.35 ఎకరాలు.10 ఎకరాల మేర గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దాదాపు350 కుటుంబాలు ఇల్లు నిర్మించుకొని రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. నగరపాలక సంస్థ ఎస్ టి పి నిర్మాణం కోసం ఈ ప్రాంతంలో నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్లను తొలగించడం జరిగినది. ఈ కూల్చివేతలో దాదాపు రెండు కోట్ల వరకు పేద ప్రజలకు నష్టం జరిగినది. ఉదయం నుండే ప్రారంభించిన ఈ కూల్చివేత పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఏది ఏమైనా జరిగినప్పటికీ పేద ప్రజలు తీవ్రంగా నష్టపోయారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా మారిశెట్టి మల్లేష్.....



అడ్డగూడూర్ మండలం,**(శుభోదయం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన అభ్యర్థిగా రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ మంత్రి వర్యులు టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల శ్యామేల్,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం,టీపిసిసి ఉపాధ్యక్షుడు అద్దంకి దయాకర్ ల ఆశీర్వాద బలంతో వారందరి అండదండలతో నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (జియస్)అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మారిశెట్టి మల్లేష్ మంగళవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.తదనంతరం జియస్ అభ్యర్థి మారిశెట్టి మల్లేష్ మాట్లాడుతూ....యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (జీయస్)అభ్యర్థిగా బరిలో నిలబడ్డాను కావున యాదాద్రి భువనగిరి జిల్లాలోని యువజన విభాగం అంతా కలిసి నన్ను గెలిపించగలరని మీ అందరికి చేతులెత్తి ప్రార్థిస్తున్నాను.నన్ను బలపరిచి నన్ను అనునిత్యం రాజకీయంగా ముందుకు నడువాలని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులందరికి మరల శాస్టాంగా నమస్కారాలు చేస్తున్న మీ తమ్ముడిని అనుకోని మీ అన్నను అనుకోని మీ బంధువును అనుకోని మీ స్నేహితుడిని అనుకోని మీ ఇంటి బిడ్డను అనుకోని భువనగిరి ప్రధాన కార్యదర్శిగా (జియస్) యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న నన్ను బంపర్ మెజారిటీతో గెలిపించగలరు.దయచేసి 18 సంవత్సరాల వయస్సు నుండి 35 సంవత్సరాల లోపు యువత మద్దతు (సపోర్ట్) చేయాలని నాయొక్క కోరిక మనవి.ఈ ఓటింగ్ ఆగస్టు 14 ఉదయం 9 గంటలు నుండి నుండి వచ్చేనెల అనగా సెప్టెంబర్ 14 సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్లో మీ అమూల్యమైన ఓటు మారిశెట్టి మల్లేష్ కి 22 వ సిరియల్ నెంబరుపై వేసి గెలిపించగలరు.యాదాద్రి భువనగిరి పట్టణ కేంద్రంతోపాటు పరిసర మండలాలు,గ్రామాలు, అయిన గ్రామ పంచాయతీలకు తాను అనునిత్యం అందుబాటులో ఉండి మండల అభివృద్ధి కోసం పాటుపడుతానని ఈ పత్రిక ద్వారా తెలియజేస్తున్నాను.జిల్లా మొత్తంలో అలాగే ఆయా గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా,మండల పెద్దమనుషుల తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని అన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి అభ్యర్థిగా కప్పల రాజేష్....



యాదాద్రి భువనగిరి, **(శుభోదయం న్యూస్):** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన కప్పల రాజేష్ కు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ మంత్రి వర్యులు టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల శ్యామేల్,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం,టీపిసిసి ఉపాధ్యక్షుడు అద్దంకి దయాకర్ ల ఆశీర్వాద బలంతో వారందరి అండదండలతో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కప్పల రాజేష్ మంగళవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.తదనంతరం నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థి కప్పల రాజేష్ మాట్లాడుతూ.... తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడి అభ్యర్థిగా బరిలో నిలబడ్డాను కావున సూర్యాపేట జిల్లాలోని 6 మండలాల ఓటర్లు యాదాద్రి భువనగిరి జిల్లాలోని 2 మండలాల ఓటర్లు అలాగే నల్లగొండ జిల్లాలోని ఒక మండల ఓటర్లు యువజన విభాగం అంతా కలిసి నన్ను గెలిపించగలరని మీ అందరికి చేతులెత్తి ప్రార్థిస్తున్నాను.నన్ను బలపరిచి నన్ను అనునిత్యం రాజకీయంగా ముందుకు నడువాలని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న సూర్యాపేట జిల్లా,భువనగిరి జిల్లా, నల్లగొండ జిల్లాకాంగ్రెస్ నాయకులందరికి మరల శాస్టాంగా నమస్కారాలు చేస్తున్న మీ తమ్ముడిని అనుకోని మీ అన్నను అనుకోని మీ బంధువును అనుకోని మీ స్నేహితుడిని అనుకోని మీ ఇంటి బిడ్డను అనుకోని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి అభ్యర్థిగా ఉన్న నన్ను బంపర్ మెజారిటీతో గెలిపించగలరు.దయచేసి 18 సంవత్సరాల వయస్సు నుండి 35 సంవత్సరాల లోపు యువత మద్దతు (సపోర్ట్) చేయాలని నాయొక్క కోరిక మనవి.ఈ ఓటింగ్ ఆగస్టు 14 ఉదయం 9 గంటలు నుండి నుండి వచ్చేనెల అనగా సెప్టెంబర్ 14 సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్లో మీ అమూల్యమైన ఓటు కప్పల రాజేష్ కి 31 వ సిరియల్ నెంబరుపై వేసి గెలిపించగలరు.ఉమ్మడి నల్లగొండ జిల్లాల ప్రజలకు పరిసర మండలాలు,గ్రామాలు, అయిన గ్రామ పంచాయతీలకు తాను అనునిత్యం అందుబాటులో ఉండి మండల అభివృద్ధి కోసం పాటుపడుతానని ఈ పత్రిక ద్వారా తెలియజేస్తున్నాను.జిల్లా మొత్తంలో అలాగే ఆయా గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా,మండల పెద్దమనుషుల తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని అన్నారు.

## గూడెపు బాబు పార్థీవ దేహానికి పూలమాలలు వేసి హార్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్....



అడ్డగూడూర్,**(శుభోదయం న్యూస్):** అడ్డగూడూర్ పట్టణ కేంద్రానికి చెందిన గూడెపు బాబు వయస్సు 45 సంవత్సరాలు మంగళవారం రోజున గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యల్దికే సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా రూపాయలు 5 వేల రూపాయలను అందజేశారు.ఆయనతోపాటు స్థానిక మాజీ యంపిటీసి పెండల భారతమ్మ,పట్టణశాఖ అధ్యక్షులు పూలపెల్లి సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంభట్ల రవి,గూడెపు పాండు,కడారి రమేష్,గూడెపు బాబు,గూడెపు నాగరాజు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడి అభ్యర్థి కప్పల రాజేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి అభ్యర్థి బైరెడ్డి సందీప్ రెడ్డి,బోడ పాండు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూర్ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి అభ్యర్థిగా బైరెడ్డి సందీప్ రెడ్డి....



అడ్డగూడూర్,**(శుభోదయం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి అభ్యర్థిగా రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ మంత్రి వర్యులు టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల శ్యామేల్,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం,టీపిసిసి ఉపాధ్యక్షుడు అద్దంకి దయాకర్ ల ఆశీర్వాద బలంతో వారందరి అండదండలతో నూతనంగా ఏర్పాటు అయిన అడ్డగూడూర్ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నని మంగళవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో బైరెడ్డి సందీప్ రెడ్డి తెలిపారు.తదనంతరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి అభ్యర్థి బైరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ....యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి అభ్యర్థిగా బరిలో నిలబడ్డాను కావున అడ్డగూడూర్ మండలంలోని యువజన విభాగం అంతా కలిసి నన్ను గెలిపించగలరని మీ అందరికి చేతులెత్తి ప్రార్థిస్తున్నాను.నన్ను బలపరిచి నన్ను అనునిత్యం రాజకీయంగా ముందుకు నడువాలని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న అడ్డగూడూర్ మండల కాంగ్రెస్ నాయకులందరికి మరల శాస్టాంగా నమస్కారాలు చేస్తున్న మీ తమ్ముడిని అనుకోని మీ అన్నను అనుకోని మీ బంధువును అనుకోని మీ స్నేహితుడిని అనుకోని మీ ఇంటి బిడ్డను అనుకోని అడ్డగూడూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి అభ్యర్థిగా ఉన్న నన్ను బంపర్ మెజారిటీతో గెలిపించగలరు.దయచేసి 18 సంవత్సరాల వయస్సు నుండి 35 సంవత్సరాల లోపు యువత మద్దతు (సపోర్ట్) చేయాలని నాయొక్క కోరిక మనవి.ఈ ఓటింగ్ ఆగస్టు 14 ఉదయం 9 గంటలు నుండి నుండి వచ్చేనెల అనగా సెప్టెంబర్ 14 సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్లో మీ అమూల్యమైన ఓటు బైరెడ్డి సందీప్ రెడ్డికి 4 వ సిరియల్ నెంబరుపై వేసి గెలిపించగలరు.అడ్డగూడూర్ పట్టణ కేంద్రంతోపాటు పరిసర గ్రామాలు అయిన 17 గ్రామ పంచాయతీలకు తాను అనునిత్యం అందుబాటులో ఉండి మండల అభివృద్ధి కోసం పాటుపడుతానని ఈ పత్రిక ద్వారా తెలియజేస్తున్నాను.మండలంలో అలాగే ఆయా గ్రామల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన మండల పెద్దమనుషుల తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని అన్నారు.

## ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజం



పాపన్నపేట,**(శుభోదయం న్యూస్):** ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని, తాము పనిచేసినన్ని రోజులు ఎంత సేవ చేసామనేదే ముఖ్యమని కుర్తివాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు వెల్లడించారు. పాఠశాల నుండి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అంజాగౌడ్, భూలిబాయి, నాగభూషణం,నరేందర్,వెంకటేశం,మనోహర్,స్వరూప రాణి ,శ్రీనివాస్ రెడ్డి లకు మంగళవారం పాఠశాలలో వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు గ్రామ యంపి టి సి సభ్యుడు రామేశ్ గౌడ్, పాఠశాల మాజీ చైర్మన్ చంద్ర శేఖర్, ఏఏపి చైర్ పర్సన్ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణ చేసిన, అమ్మిన వ్యక్తులపై కఠిన చర్యలు

- ఎస్సై కె.ప్రతాప్ రెడ్డి



మచిలీపట్నం రిపోర్టర్,**(శుభోదయం న్యూస్):** పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్మిన, రవాణా చేసిన వ్యక్తుల పై కఠిన చర్యలు తప్పవని ఘంటసాల ఎస్సై కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. ఘంటసాల మండలం ఓ వ్యక్తి అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని మంగళవారం అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## "నిషా ముక్త్ భారత్ అభియాన్""

### రామవరపాడు గ్రామం నీ మాదక ద్రవ్య రహితంగా మారుస్తాం



**(శుభోదయం న్యూస్):** విజయవాడ రూరల్ మండలం పరిధిలోని రామవరపాడు సెక్టార్ పరిధిలో రామవరప్పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం నాడు 'నిషా ముక్త్ భారత్ అభియాన్'" లో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మాదక ద్రవ్యర హితంగా మన రాష్ట్రాన్ని, మన జిల్లాని, మన గ్రామాన్ని, మార్చడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసినారు.'నిషా ముక్త్ భారత్ అభియాన్'" కింద అందరము ఐక్యంగా ఉండి సమాజం కుటుంబం స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా డ్రగ్స్ రహితంగా ఉంటామని మార్పు మనతోనే ప్రారంభం కావాలని విద్యార్థి విద్యార్థినులు అందరూ ప్రతిజ్ఞ చేసినారు. ఈ కార్యక్రమంలో అంగన్ సూపర్ వైజర్ స్వర్ణకుమారి, ఆంగన్ వాడి కార్యకర్తలు, స్కూలు ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆజాదిక అమృత్ మహొత్సవ ర్యాలీ



తనకల్లు,**(శుభోదయం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆజాద్ కా అమృత్ మహొత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులతో కలిసి ప్రధాన కూడలి లోని అంబేద్కర్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో యుగంధర్ పాఠశాల చైర్మన్ రవిచంద్ర పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ కుటుంబానికి బాసటగా టీవీ5 యాజమాన్యం

### 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన చైర్మన్ బి.ఆర్ నాయుడు



అనంతపూర్, (శుభోదయం న్యూస్): గుండెపోటుతో హఠాన్మరణం చెందిన అనంతపూర్ టీవీ5 స్టాఫ్ కెమెరామెన్ చంద్రశేఖర్ కుటుంబానికి అండగా నిలవాలని టివి 5 యాజమాన్యం నిర్ణయించింది. సుదీర్ఘకాలం సంస్థకు సేవలు అందించిన చంద్రశేఖర్ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ చైర్మన్ బిఆర్ నాయుడు ప్రకటించారు. చంద్రశేఖర్ సతీమణికి ఈ సహాయాన్ని అందించనున్నాము.

## కస్తూర్బా విద్యాలయం లో పోలీస్ కళాబృంద ప్రదర్శన



ఎల్లారెడ్డి,**(శుభోదయం న్యూస్):** మండలంలోని కస్తూర్బా విద్యాలయం నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది.ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి యస్ ఐ మహేష్,షీ టీం, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ గురించి, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా నిర్మూలన మరియు డ్రగ్స్, మత్తు పదార్థాల గురించి మాట్లాడి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నంబర్స్ 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ఇట్టి కార్యక్రమానికి, ఎల్లారెడ్డి ఎస్ ఐ మహేష్ ,మరియు సిబ్బంది,కళాబృంద సభ్యులు షీ టీం సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

## కేసు నమోదు చేయలేదని పోలీస్ స్టేషన్ వద్ద ఆత్మహత్య ప్రయత్నం చేసిన రైతు



యాడికి,**(శుభోదయం న్యూస్):** తన పంటను నాశనం చేసిన వ్యక్తుల పైన కేసు నమోదు చేయలేదని పురుగుల మందు సేవించి రైతు ఆత్మహత్య ప్రయత్నం చేయడం మండలంలో కలకలం రేపింది. వివరాల్లోకెళ్తే మండలంలోని వీరన్న పల్లె గ్రామంలో నివాసం ఉంటున్న వర కంబగిరి స్వామి గత 35 సంవత్సరాలుగా తనకున్న పొలంలో పంట సాగు చేసుకుంటున్నాడు. అన్నదమ్ముల పంపకాలలో వచ్చిన భూమిని అమ్మి వేరే ఊరికి వెళ్ళిన తమ దాయాదులు మళ్ళీ వచ్చి తన పొలంలో దున్నడం జరిగిందని తన కంది మరియు కొర్ర పంటను నాశనం చేశారని ఐదు రోజుల కిందట యాడికి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడానికి ప్రయత్నం చేస్తే కేసు నమోదు చేయకుండా తిప్పుతుండడంతో ఎన్నిసార్లు అడిగినా పోలీస్ స్టేషన్లో న్యాయం జరగకపోవడంతో మనస్థాపం చెందిన కంబగిరి మంగళవారం పోలీస్ స్టేషన్ వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. వెంటనే కంబగిరి స్వామిని యాడికి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని బాధితుని తల్లిదండ్రులు తెలియజేశారు. బాధితుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలియజేశారు.

## 50 వేలు ఆర్థిక సహాయం అందజేసిన టీం భగత్ సింగ్



తనకల్లు,**(శుభోదయం న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన డి. రమేష్ కు మంగళవారం టీం భగత్ సింగ్ తరపున 50,000 ఆర్థిక సహాయాన్ని రమేష్ అన్న శ్రీనివాసులకు అందజేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని టీం భగత్ సింగ్ సభ్యులు యుగందర్ తెలిపారు.


## జోగి రమేష్ ఖబడ్దార్ : చేజర్ల సతీష్



బాపట్ల పట్టణం,**(శుభోదయం న్యూస్):** బాపట్ల పట్టణం ని దాకా వస్తే గాని కులం గుర్తుకు రాలేదా అంటూ మండి పడ్డారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకుడు చేజర్ల సతీష్, గత ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేసినప్పుడు ఏం మాట్లాడారో జోగికి గుర్తు లేదా?. అమర్నాథ్ గౌడ్ అనే చిన్న కుర్రాడిని హత్య చేసినప్పుడు కులాలు కూడు పెడతాయా అన్న వ్యక్తి జోగి రమేశ్. ఇప్పుడు ఎందుకు కులాల గురించి మాట్లాడుతున్నారు. కుటుంబ లబ్ధి కోసం చేసిన భూ అక్రమాలు ఇప్పుడు రుజువవుతుంటే తమది బీసీ కులం అంటూ కుల ప్రస్తావన తెస్తున్నారు. టీడీపీ ఎప్పుడూ కులాల గురించి మాట్లాడదు. అగ్రిగోల్డ్ భూమిని కబ్జా చేశారని గుర్తించాకే చట్టం తన పని తాను చేసుకుపోతోంది. ఇందులో రాజకీయ జోక్యం ఎక్కడుంది?. మీరు రూ.5కోట్ల విలువైన ఆస్తిని కాజేసే ప్రయత్నం చేశారు. తెలుగుదేశం క్రమశిక్షణ కలిగిన పార్టీ. తెలుగుదేశం పార్టీ ఎక్కడా ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవు అని చేజర్ల సతీష్ అన్నారు.

## రెచ్చిపోతున్న సైబర్ కేటుగాళ్లు...!!

### అమాయకులను టార్గెట్ చేస్తూ వేల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు




కామారెడ్డి జిల్లా,**(శుభోదయం న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కాకులగుట్ట తండాకు చెందిన సంతోష్కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. ఆర్బీఐ అధికారులం అంటూ నమ్మించాడు. క్రెడిట్ కార్డ్ ఇయర్లీ చార్జ్ పే చేయాలని చెప్పాడు. సంతోష్ వాట్సప్ నెంబర్కు లింక్ పంపాడు. సంతోష్ లింక్ ఓపెన్ చేయగానే అతని ఎస్ బి ఐ క్రెడిట్ కార్డ్ నుంచి 67 వేల 700 రూపాయల నగదు డెబిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో మోసపోయానని గ్రహించిన సంతోష్.. సైబర్ క్రైమ్ 1930 నెంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. అనంతరం బాధితుడు స్థానిక మాచారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుర్తు తెలియని ఫోన్ నంబర్లు, మెసేజ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు పోలీసులు.

# అమరావతికి రూ.15 వేల కోట్లు ఖాయమేనా



## వరల్డ్ బ్యాంక్ గ్యారంటీ..!

**అమరావతి,:**ఏపీ రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్ల రుణసాయం ప్రపంచబ్యాంక్ నుంచి అందించేందుకు గ్యారంటీ ఇస్తామని ఈసారి కేంద్ర బడ్జెట్ లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇది జరిగిన నెల రోజుల్లోపే ప్రపంచ బ్యాంక్ బృందం తాజాగా అమరావతి రాజధానికి వచ్చింది. రెండు రోజుల పాటు రాజధానిలో నిర్మాణాలను పరిశీలించిన వరల్డ్ బ్యాంక్ టీమ్ చివరిగా సీఎం చంద్రబాబుతో భేటీ అయి ఆయన విజన్ ఏంటో తెలుసుకుంది. ఈ భేటీలో వరల్డ్ బ్యాంక్ టీమ్ కీలక హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. నలుగురు సభ్యుల వరల్డ్ బ్యాంక్ టీమ్ అమరావతిలో పర్యటించి భవనాల తాజా పరిస్థితి తెలుసుకున్నాక చంద్రబాబుతో భేటీ అయింది. ఇందులో 2050 నాటికి అమరావతి జనాభా 35 లక్షలకు చేరుకుంటుందని, వీరికి ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.15 వేల కోట్లను రుణంగా ఇవ్వాలని చంద్రబాబు కోరారు. రాజధానిలో 20 శాతాన్ని పార్కులు, పచ్చదనంతో గ్రీన్ ఏరియాగా మార్చుతామని, అమరావతిలోని ప్రతి ఒక్కరూ కాలినడకన పార్కులకు చేరుకునే స్థాయిలో వీటిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ, రోడ్ల కనెక్టివిటీ, మంచినీరు, ట్రంక్ ఇన్‌ఫ్రాల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన సౌకర్యాలు అందుబాటులోకి తెస్తామన్నారు. వీటి కోసం తొలి విడతగా రూ.15 వేల కోట్లు కోరారు. అయితే గతంలో రూ.3500 కోట్లు ఇచ్చేందుకు సిద్ధమై చివరి నిమిషంలో స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులతో ఆగిపోయిన ప్రపంచబ్యాంక్.. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం వద్దనడంతో ఈ ప్రతిపాదన వెనక్కి తీసుకుంది. ఇప్పుడు పరిస్థితులు ఎలా ఉన్నాయనే అంశంపై చంద్రబాబును ప్రపంచబ్యాంక్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో పరిస్థితులు మారినప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించినట్లు సమాచారం. దీనిపై మరింత క్లారిటీ తీసుకునేందుకు మరోసారి అమరావతికి వస్తామని ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు చంద్రబాబుకు తెలిపారు. అయితే ఓవైపు కేంద్రం గ్యారంటీ ఉండటం, మరోవైపు చంద్రబాబు అమరావతి అభివృద్ధి ప్రణాళికల్ని ముందుంచిన నేపథ్యంలో ప్రపంచ బ్యాంక్ టీమ్ తదుపరి భేటీలో రూ.15 వేల కోట్ల రుణ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసే అవకాశాలున్నాయి. అదే జరిగితే సాధ్యమైనంత త్వరలో అమరావతిలో మౌలిక సదుపాయాల్పనతో పాటు ఇతర పనులు ప్రారంభం కాబోతున్నాయి.

# ఎమ్మెల్సీ కవిత విడుదలలో జాప్యం..
# సుప్రీం ఏం చెప్పిందో తెలుసా




**హైదరాబాద్, :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఓసారి బయటికి వచ్చి మళ్ళీ జైళ్ళోకి వెళ్ళారు.అంతకు ముందు మాగుంట రాఘవరెడ్డి అప్రూవర్‌గా మారారు. ఇటీవల ఆప్ నేత శిషోడియా జైలు నుంచి బెయిలుపై విడుదలయ్యారు. కానీ ఇదే కేసులో జైలుకెళ్ళిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పటికీ విడుదల కాలేదు. పలుమార్లు కెటిఆర్,హరీష్‌రావు ఢిల్లీ పెద్దలతో చర్చలు జరిపి వచ్చారు. కవితను కూడా పరామర్శించి ధైర్యం చెప్పి వచ్చారు. బెయిల్ కోసం ఆమె పెట్టుకున్న పిటీషన్‌లను కోర్టు తీసుకోవడం లేదు.ఈ నేపథ్యంలో అసలు కవిత జైలు నుంచి విడుదల అవుతుందా.. లేక అక్కడే ఉంటుందా అనే అనుమానాలు బలపడుతున్నాయి.ఈ కేసులో ఉన్న వాళ్ళు ఒక్కొక్కరుగా బయటికి వస్తుంటే ఆమె మాత్రం విడుదల కాకపోవడానికి కారణం ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మోడీ ప్రభుత్వంతో కేసీఆర్ రాజీపడే వరకు ఆమె జైల్లోనే ఉండాలా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. లిక్కర్ స్కాకమ్ కేసులో గత మార్చి 15న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని సీబీఐ అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి అంటే%ౌ% గత 5 నెలలుగా ఆమె ఢిల్లీలోని తీహార్ జైల్లోనే ఉన్నారు. ఈ వారంలో ఆమె బెయిల్‌పై బయటకు వస్తారని ఆమె సోదరుడు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కనుక మోడీ ప్రభుత్వంతో కేసీఆర్ ఏదో విదంగా రాజీపడి ఉండవచ్చని అందరూ అనుకున్నారు. అలా అనుకోవడం తప్పన్నారు కేటీఆర్. అది తప్పో ఒప్పో అన్న సంగతి అటుంచితే ఆయన చెప్పిన్నట్లు కవితకి ఈసారి కూడా బెయిల్ రాలేదు.ఆమె బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపి ఆగస్ట్ 20కి మళ్ళీ వాయిదా వేసింది. కనీసం అంత వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యర్ధించినా సుప్రీంకోర్టు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ కేసులో కవితే కీలక వ్యక్తి అని,బయటికి వస్తే సాక్షులను తారుమారు చేస్తారని దర్యాప్తు సంస్థలు కోర్టుకి విన్నవించుకున్నాయి. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన సాక్ష్యాలను ఇప్పటికే ధ్వంసం చేశారని కవితపై అభియోగం ఉంది.అత్యంత ప్రభావం చూపే వ్యక్తిగా ఉన్న ఆమెకు బెయిల్ ఇవ్వవద్దని దర్యాప్తు సంస్థలు వాదిస్తున్నాయి. సీబీఐ, ఈడీ వాదనలు వినకుండా మధ్యంతర బెయిల్ కూడా మంజూరు చేయలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పేసింది.ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ సిఎం అర్వింద్ కేజ్రీవాల్, మాజీ డెప్యూటీ సిఎం మనీష్ సిసోడియా తదితరులందరికీ బెయిల్ ఇచ్చి కవితకు బెయిల్ ఇవ్వకపోవడం ఏమిటనే ముకుల్ రోహత్గీ వాదనలను కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం పట్టించుకోలేదు. ఆమెకు బెయిల్ మంజూరు చేసే విషయంలో సీబీఐ, ఈడీలు తమ వాదనలు వినిపించాలని ఆదేశిస్తూ ఈ నెల 20కి ఈ కేసుని వాయిదా వేసింది. ఈ 15వ తేదీన దేశమంతా స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నారు. కానీ కవితకు మాత్రం స్వాతంత్ర్యం రావడం లేదని సెట్టైర్లు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఇటీవల కెటిఆర్ చేసిన కామెంట్‌పైన కూడా కామెంట్లు వినిపిస్తున్నాయి. 5 నెలల్లో కవిత 11 కిలోల బరువు తగ్గారని కెటిఆర్ చెప్పగా పలువురు నెటిజెన్‌లు%ౌ%బరువు తగ్గాలనుకుంటే తీహార్ జైలుకి వెళ్ళండి అంటూ మీమ్స్ వదులుతున్నారు. బిఆర్ఎస్‌ని బీజేపీలో విలీనం చేసి ఉంటే ఈపాటికి కవిత కేంద్ర మంత్రి అయ్యుండేవారు కదా అని కామెంట్లు కూడా వస్తున్నాయి. కవితకు జైలు నుంచి త్వరలోనే విముక్తి లభించాలని ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారు.

# నా రాజకీయ జీవితమే ఉదాహరణ..!



**అమరావతి,:**రెండున్నర నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం మీద వ్యతిరేకత కనిపిస్తోంది. ఇంటికే వచ్చే పెన్షన్ విధానం పోయింది. ఇంటికే వచ్చే రేషన్ విధానం పోయింది అని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చాయి. ఇ-క్రాప్, ఉచిత పంటల భీమా పోయింది. శాంతి భద్రతలు నీరుగారిపోయాయి. దిశ యాప్ కూడా పోయింది. గ్రామాల్లో ఇంటింటికీ సేవలు నిలిచిపోయాయి అని తెలిపారు. అలాగే ఆరోగ్య శ్రీ సేవలు పూర్తిగా కుంటిపడ్డాయి. ఎన్నికల కోడ్ కారణంగా.. నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ చెల్లింపులను ఇవ్వడంలేదు. ప్రతిమూడునెలలకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేవాళ్లం. ఇప్పుడు 2 త్రైమాసికాలు అయిపోయిన డబ్బులు ఇవ్వడంలేదు. చంద్రబాబు మోసపూరిత హామీలు కారణంగా ఎన్నికలలో ప్రజలు కాస్త అటువైపు మొగ్గారు. ఇప్పుడు ప్రజలను మళ్లీ చంద్రబాబు మోసం చేస్తున్నాడు. ఇన్ని మోసాలు, ఇన్ని అబద్ధాలు కారణంగా చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో మీరు ఊహించుకోండి. కష్టాలు అనేవి లేకుండా ఉండవు. ప్రతి రాత్రి తర్వాత మళ్లీ పగలు రాక తప్పదు. నా రాజకీయ జీవితమే ఇందుకు ఉదాహరణ. వేధింపుల్లో భాగంగా నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. అయినా నిబ్బరంతో, వ్యక్తిత్వంతో నిలబడాలి అని జగన్ అన్నారు.

# స్కూలు బస్సులకు ఫిట్‌నెస్ టెస్టులు చేయాలి




**అమరావతి,:** స్కూళ్లకు విద్యార్థులను తరలించే అన్ని వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో స్కూలు వ్యాను బోల్తా పడి భవిష్య అనే చిన్నారి మృతి చెందడంపై సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'అన్ని బస్సుల ఫిట్‌నెస్‌పై అధికారులు స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలి. ఫిట్‌నెస్ లేని బస్సుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి' అని సీఎం స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనలో రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. కొత్త పారిశ్రామిక విధానం రూపకల్పనపై సీఎం సమీక్ష చేశారు. 'దేశంలో మొదటి 5 రాష్ట్రాలతో పోటీ పడేలా, వృద్ధి రేటు 15% లక్ష్యంగా కొత్త పారిశ్రామిక విధానం ఉండాలి. పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్య పాలసీలు వంద రోజుల్లోగా తీసుకురావాలి' అని సీఎం వెల్లడించారు. సీఎం చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్రాధ్యక్షురాలు దగ్గుబాటి పురందీశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిద్దరూ రాజకీయ, అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే నామినేటెడ్ పోస్టులు, విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా వీరు చర్చించినట్లు సమాచారం. కాగా నామినేటెడ్ పోస్టుల్లో బీజేపీకి 10 శాతం పదవులు కేటాయించినట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

# అంతరిక్షం నుంచి అంతుచిక్కని రేడియో సిగ్నల్స్

**న్యూఢిల్లీ,:** అంతరిక్షం నుంచి వెలువడుతున్న వింత రేడియో సిగ్నల్స్ శాస్త్రవేత్తలను తెగ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఖగోళ శాస్త్రవేత్తలు తాజాగా ఆస్ట్రేలియాలోని మూడు వేర్వేరు ప్రాంతాల గుండా ఒకే కక్ష్యలో తిరుగుతూ ప్రతి గంటకు పునరావృతమవుతున్న రేడియో సిగ్నల్స్‌ను గుర్తించారు.

## మరి వీటి గురించి శాస్త్రవేత్తలు ఏమంటున్నారంటే..

రేడియో సిగ్నల్స్ గురించి ఇప్పటికే కొన్ని సిద్ధాంతాలు ఉన్నప్పటికీ, తాజాగా కనిపించిన వింత సిగ్నల్స్ శాస్త్రవేత్తల ముందు మరిన్ని సవాళ్లను ఉంచాయి. ఆస్ట్రేలియన్ స్క్వేర్ కిలోమీటర్ అర్రే పాత్‌ఫైండర్ (ఏఎస్‌కేఏపీ)రేడియో టెలిస్కోప్ ద్వారా సేకరించిన డేటాలో ఈ తరహాలోని మొదటి సిగ్నల్ కనిపించింది. ఇది ప్రతి 53.8 నిమిషాలకు పునరావృతమవుతున్నట్లు శాస్త్రవేత్తలు గమనించారు. ఈ సిగ్నల్ మూడు వేర్వేరు రాష్ట్రాల గుండా వెళు తోంది. ఈ సిగ్నల్ 10 నుంచి 50 సెకన్ల మధ్య ప్రకాశవంతమైన వెలుగులను విరజిమ్ముతోంది. ఈ రేడియో తరంగాలు అన్నీ ఒకే దిశలో పాయింట్ అవుతున్నాయి. దీనిపై అధ్యయనం సాగిస్తున్న డాక్టర్ మనీషా కాలేబ్ మాట్లాడుతూ ఈ రేడియో సిగ్నల్ మూడు విభిన్న ఉద్గార స్థితులను ప్రదర్శిస్తుండటం విచిత్రంగా ఉందని, దీని లక్షణాలు పూర్తి భిన్నంగా ఉన్నాయని అన్నారు. దక్షిణాఫ్రికాలోని మీర్‌కాట్ రేడియో టెలిస్కోప్ ఈ సిగ్నల్స్‌ను గుర్తించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ విభిన్న సంకేతాలను ఉత్పత్తి చేస్తున్న రేడియో సిగ్నల్ వెనుక ఏమి ఉందనే దానిపై పరిశోధనలు సాగుతున్నాయి. శాస్త్రవేత్తలు తెలిపిన వివరాల ప్రకారం ఇది న్యూట్రాన్ నక్షత్రం లేదా వైట్ డ్వార్ఫ్ నుండి వెలువడుతున్నట్లు తెలుస్తోంది. ఈ సిగ్నల్‌కున్న విచిత్రమైన లక్షణాలు ఇప్పటివరకూ ఉ?న్న భౌతిక శాస్త్ర వివరణలకు



అందని విధంగా ఉన్నాయి. న్యూట్రాన్ నక్షత్రాలు, వైట్ డ్వార్ఫ్ మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. అవి రెండూ భారీ నక్షత్రాల నుండి ఉత్పన్నమవుతాయి. న్యూట్రాన్ నక్షత్రాలు క్రమం తప్పకుండా రేడియో తరంగాలను విడుదల చేస్తాయి. వైట్ డ్వార్ఫ్ ఎలక్ట్రాన్ క్షీణించిన మూలకం. న్యూట్రాన్ నక్షత్రం అనేది న్యూట్రాన్ క్షీణించిన మూలకం . వైట్ డ్వార్ఫ్ అనేది భారీ వ్యాసార్థాన్ని కలిగి ఉంటుంది. ఇది న్యూట్రాన్ నక్షత్రం కంటే తక్కువ సాంద్రత కలిగి ఉంటుంది. కాగా అంతరిక్షం నుంచి పునరావృతమయ్యే ఇటువంటి రేడియో సిగ్నల్స్ శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరడచం ఇదేమీ మొదటిసారికాదు. కొన్ని సంవత్సరాల క్రితం కూడా ఇటువంటి సిగ్నల్స్‌ను గుర్తించారు. అయితే ఇది న్యూట్రాన్ నక్షత్రం నుండి వచ్చినదా, లేదా అంతుచిక్కని వైట్ డ్వార్ఫ్ పల్సర్ నుంచి వచ్చినదా అనేది మరిన్ని పరిశోధనలతో వెల్లడికానుంది. దీనిపై శాస్త్రవేత్తలు మరింత లోతుగా అధ్యయనం సాగిస్తున్నారని డాక్టర్ మనీషా కాలేబ్ తెలిపారు.

# స్వచ్ఛ గాలి కేరాఫ్ ఏపీ


**రాష్ట్రంలో సత్ఫలితాలిస్తున్న కాలుష్య నివారణ చర్యలు**

**పొల్యూషన్ తగ్గించేందుకు 2019లో దేశవ్యాప్తంగా 131 పట్టణాలు ఎంపిక చేసిన కేంద్రం**

**అందులో 13 ఆంధ్రప్రదేశ్ నుంచే**

**కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు**

**విజయవాడ సహా ప్రధాన పట్టణాల్లో గణనీయంగా తగ్గుతున్న కాలుష్యం**



అమరావతి: రాష్ట్రంలో 13 పట్టణాల్లో వాతావరణ కాలుష్యం తగ్గించడంపై నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సీఏపీ) కింద చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా 131 పట్టణాలు, 10 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో వాయుకాలుష్యం తగ్గించే విధంగా 2019లో ఈ కార్యక్రమాన్ని కేంద్రం ప్రారంభించింది. 2025-26 నాటికి వాతావరణ కాలుష్యాన్ని ఆయా ప్రాంతాల్లో తగ్గించడం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. 2023-24లో నమోదైన వాతావరణ కాలుష్యం డేటా ప్రకారం..దేశవ్యాప్తంగా 131 పట్టణాల్లో అత్యధిక కాలుష్యం నమోదవుతుండగా... అందులో ఏపీ నుంచి 13 ప్రాంతాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా చూస్తే అత్యధికంగా ఢిల్లీ 208 పీఎం10తో తొలి స్థానంలో నిలిచింది. దేశస్థాయిలో విశాఖ 30వ స్థానంలో, కడప 128వ స్థానంలో నిలిచాయి. కాలుష్యం పెరుగుదలలో పీఎం10 (వాతావరణంలో పీల్చుకునే స్థాయిలో ఉండే 10 మైక్రోమీటర్ల వ్యాసం కలిగిన ముతక కణాలు) స్థాయి 120 పాయింట్లతో ఏపీలో విశాఖ తొలి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో రాజమహేంద్రవరం, విజయనగరం, ఏలూరు నిలిచాయి. 42 పీఎం10 స్థాయితో ఏపీలో కడప చివరి స్థానంలో నిలిచింది.

## విజయవాడలో తగ్గుముఖం

ఈ పథకం అమలు తర్వాత రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల్లో కాలుష్యం తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎన్‌సీఏపీ చర్యలతో విజయవాడ, కడప, కర్నూలు, నెల్లూరు వంటి పట్టణాల్లో కాలుష్యం తగ్గుముఖం పట్టింది. 2022-23లో విజయవాడలో పీఎం10 స్థాయి 90 పాయింట్లుగా ఉంటే అది 2023-24కు 61 పాయింట్లకు చేరింది. ఇదే సమయంలో కడపలో 57 నుంచి 42కు, నెల్లూరులో 56 నుంచి 52కు, కర్నూలులో 64 నుంచి 56కు తగ్గినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే విశాఖలో వాతావరణ కాలుష్యం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడ 2022-23లో పీఎం10 స్థాయి 116 పాయింట్లుగా ఉండగా అది 2023-24 నాటికి 120 పాయింట్లకు పెరిగింది. రాజమహేంద్రవరంలో 68 నుంచి 76, గుంటూరులో 60 నుంచి 61 పాయింట్లకు పెరిగింది. జనాభా పెరుగుదల, పారిశ్రామిక పురోగతి ఎక్కువ అవడం, స్థానికంగా వాతావరణ మార్పులు చోటుచేసుకోవడం తదితర కారణాల వల్ల ఈ ప్రాంతాల్లో కాలుష్యం పెరుగుతున్నట్లు తెలిపింది.

## ఏపీలో ఇప్పటివరకు రూ.109.78 కోట్ల వినియోగం

వాతావరణంలో పీఎం10, పీఎం 2.5 స్థాయిలను ప్రస్తుతమున్న స్థాయి నుంచి 2025-26కి కనీసం 40% తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 131 పట్టణాలకు రూ.19,614 కోట్లను కేటాయించింది. 10 లక్షల కంటే అధిక జనాభా కలిగిన నగరాల్లో ఈ మొత్తాన్ని 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు విడుదల చేస్తుండగా.. మిగిలిన పట్టణాలకు స్థానిక సంస్థల ద్వారా విడుదల చేస్తోంది. ఈ మొత్తంలో ఇప్పటివరకు రూ.11,211.13 కోట్లను ఖర్చు చేసింది. ఎన్‌సీఏపీ కింద ఏపీ నుంచి ఎంపికైన 13 పట్టణాలకు ఇప్పటివరకు రూ.361.09 కోట్లు విడుదల చేయగా అందులో రూ.109.78 కోట్లను ఖర్చు పెట్టారు. వాతావారణ కాలుష్యానికి కారణమైన రహదారులపై దుమ్ము, వ్యర్థాలను తగలపెట్టడం, వాహన, పారిశ్రామిక కాలుష్యం, నిర్మాణ రంగ వ్యర్థాలు వంటి వాటిని గుర్తించి వాటిని నియంత్రించడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాయి.

# భావి ఒలింపిక్స్‌కు వడదెబ్బ!

**ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఎండలు**

**2050 నాటికి చాలా నగరాలకు ఒలింపిక్స్ నిర్వహణ కలే!**

**ప్రారంభ వేడుకల సందర్భంగా వర్షం...**

**తర్వాత వారంపాటు దంచి కొట్టిన ఎండలు...**

**వారం పాటేమో ఆహ్లాదకర వాతావరణం...**

**ముగింపు రోజు మరోసారి తారెత్తించిన ఎండలు...**

ఇదీ పారిస్ ఒలింపిక్స్‌తో వాతావరణం ఆటాడుకున్న తీరు. నాలుగేళ్లకోసారి జరిగే ఒలింపిక్ క్రీడా వేడుకల నిర్వహణను దేశాలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తాయి. కానీ 2050 నాటికి చాలా దేశాలకు ఒలింపిక్స్ నిర్వహణ కలగానే మిగలనుంది. ఆయా దేశాల్లో ఎండలు ఇప్పటికే తారెత్తిస్తుండటం, 2050కల్లా ప్రమాదకర స్థాయిని దాటేలా ఉండటమే ఇందుకు కారణం. ఒలింపిక్స్ జరిగేదే ప్రధానంగా వేసవిలోనే. కనుక ఉష్ణోగ్రతలు 27.8 డిగ్రీల సెల్సియస్ దాటితే వాటి నిర్వహణను రద్దు చేయాలన్నది అంతర్జాతీయ క్రీడా నిపుణుల సిఫార్సు. ఆ లెక్కన గతంలో ఒలింపిక్ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అట్లాంటా (అమెరికా), బీజింగ్ (చైనా), ఏథెన్స్ (గ్రీస్), టోక్యో (జపాన్) వంటి పలు నగరాలకు ఇంకెప్పటికీ ఆ అవకాశం దక్కబోదు. ఆ నగరాల్లో వేసవిలో ఎండలు మండిపోవడం పరిపాటిగా మారింది. అంతేకాదు, వచ్చే (2028) ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోయే అమెరికాలోని లాస్ ఏంజెలెస్ ఎండలపరంగా చూసుకుంటే ఏ మేరకు సురక్షితమన్న ఆందోళన ఇప్పట్నుంచే మొదలైంది. ఆదివారం అక్కడ ఉష్ణోగ్రతలు ఏకంగా 34 డిగ్రీలు దాటేయడమే ఇందుకు కారణం! పారిస్‌లో ఒలింపిక్స్ ముగింపు వేడుకల సందర్భంగా ఆదివారం ఏకంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి! వాతావరణ మార్పులు ప్రపంచాన్ని ఎంతగా అతలాకుతలం చేస్తున్నాయో, రోజురోజుకూ ప్రమాదం అంచులకు నెడుతున్నాయో చెప్పేందుకు ఈ పరిణామం మరో తార్కాణమని పర్యావరణ నిపుణులు అంటున్నారు. ప్రపంచంలోని ప్రధాన నగరాల్లో చాలావరకు 2050 నాటికి ఒలింపిక్స్ నిర్వహించేందుకు అనువైన పరిస్థితులు ఉండబోవని ప్రఖ్యాత క్లైమేట్ సైన్స్, అనలిటిక్స్ స్వచ్ఛంద సంస్థ 'కార్బన్‌ప్లాన్' హెచ్చరించింది. వాటిలో ఉష్ణోగ్రతలు భరించలేనంతగా పెరిగిపోతాయని పేర్కొంది. వాతావరణ మార్పుల ధోరణి ఆధారంగా రూపొందించిన గణాంకాలతో విడుదల చేసిన తాజా నివేదికలో సంస్థ ఈ మేరకు పేర్కొంది.

## ఎన్నో సమస్యలు...

ఎండలు సురక్షితమైన ఉష్ణోగ్రత పరిధిని దాటితే ఒలింపిక్స్ నిర్వహణకు ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు... ప్రఖ్యాత అథ్లెట్లు చాలా మంది ప్రధానంగా చలి దేశాల నుంచే వస్తారు. ఈ స్థాయి ఎండలను వాళ్లు అస్సలు తట్టుకోలేరు దాంతో క్రీడాకారులు ఎండకు సొమ్మసిల్లిపోవడం, వడదెబ్బ బారిన పడటం వంటి సమస్యలు పొంచి ఉంటాయి ఇవి వారిలో తీవ్ర అనారోగ్యానికి, కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉంటుంది.



2020 టోక్యో ఒలింపిక్స్‌లో ప్రతి 100 మంది అథ్లెట్లలో ఒకరు ఎండలకు తాళలేక కళ్లు తేలేశారు! దాంతో మారథాన్, వాకింగ్ వంటి ఈవెంట్లను పర్వతప్రాంత నగరమైన సపోరోకు మార్చినా లాభం లేకపోయింది. ఆరుగురు వాకర్లు, రన్నర్లు వడదెబ్బ బారిన పడ్డారు.

## ఇలా కొలుస్తారు...

సమస్యలకు దారితీసే స్థాయి ఎండ వేడిమిని వెట్ బల్బ్ గ్లోబ్ టెంపరేచర్‌గా పిలుస్తారు. వేడి, తేమ, గాలి వేగం, సూర్యుని కోణం, మేఘావరణం వంటి పలు అంశాల ప్రాతిపదికన దీన్ని నిర్ణయిస్తారు. ఆ లెక్కన ఒలింపిక్స్ నిర్వహణకు సురక్షితమైన ఉష్ణోగ్రత పరిధి 27.8 డిగ్రీ సెల్సియస్‌గా నిర్ణయించారు. ఎండలు అంతకు మించితే పోటీల వాయిదా, అవసరమైతే రద్దు తప్పనిసరని అంతర్జాతీయ క్రీడా నిపుణులు చెబుతారు.

## వచ్చే ఒలింపిక్స్ సంగతి ఏమిటీ

2028 ఒలింపిక్స్‌కు వేదిక అమెరికాలోని లాస్ ఏంజెలెస్. అక్కడ పసిఫిక్ గాలుల కారణంగా వాతావరణం సాధారణంగా ఆహ్లాదకరంగా ఉంటుంది. కనుక పెద్దగా సమస్య ఉండదని భావించారు. కానీ ఒకట్రెండేళ్లుగా లాస్ ఏంజెలెస్‌లో ఎండలు గట్టిగానే ప్రతాపం చూపుతున్నాయి. తాజాగా ఆదివారం 34 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ స్థాయి ఉష్ణోగ్రతలు అక్కడ క్రమంగా పరిపాటిగా మారుతుండటం ఒలింపిక్ కమిటీని ఇప్పటినుంచే ఆందోళనపరుస్తోంది. 2032 ఒలింపిక్స్‌కు ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ వేదిక కానుంది. వేసవిలో అక్కడ కూడా ఎండలు తారెత్తిస్తాయి. కానీ ఒలింపిక్స్ నిర్వహించే జూలై చివరి నాటికి శీతాకాలమే ఉంటుంది. కనుక పెద్దగా సమస్య ఉండబోదని భావిస్తున్నారు.

## మనకు కష్టమే!

2036 ఒలింపిక్స్ వేదిక ఎంపిక మాత్రం నిర్వాహకులకు పెద్ద పరీక్షగానే మారనుంది. అందుకు బిడ్స్ వేసిన ఆరు దేశాల్లో భారత్ కూడా ఉండటం విశేషం. అహ్మదాబాద్‌లో ఈ విశ్వ క్రీడా సంరంభాన్ని నిర్వహించాలని కేంద్రం పట్టుదలగా ఉంది. ఇండొనేసియా నూతనంగా నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక రాజధాని నుసంతర, దోహా (ఖతర్), ఇస్తాంబుల్ (తుర్కియే), వార్సా (పోలండ్), శాంటియాగో (చిలీ) కూడా బరిలో ఉన్నాయి. కానీ ఉష్ణోగ్రతల కోణంలో చూస్తే అహ్మదాబాద్, న్రుసంతర, దోహాల్లో ఒలింపిక్స్ నిర్వహణ అస్సలు సాధ్యపడకపోవచ్చు. ఇది అంతిమంగా వార్సా, శాంటియాగోలకు అడ్వాంటేజ్‌గా మారొచ్చు. వాటి తర్వాత ఇస్తాంబుల్ కూడా ఉష్ణోగ్రతపరంగా కాస్త అనువుగానే ఉండనుంది. నవంబర్, డిసెంబర్ మాసాల్లో అనుమతించే పక్షంలో అహ్మదాబాద్‌కు చాన్సుంటుంది.